RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 76 పేజీలు: 08 ఆదివారం31 ఆగస్టు 2025



## సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు.

ప్రజా గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇవాళ భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది.



## ఎమ్మెల్సీగా అజారుద్దీన్, కోదండరాం

ప్రజా గొంతుక డెస్క్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల విషయంలో తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది.గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ప్రొ. కోదండరాం, జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్ ల నియామకాన్ని ఇటీవల సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ జరిగిన కేబినెట్ భేటీలో ఇదో కోటాలో తిరిగి కోదండరాంతో పాటు అజారుద్దీన్ పేరును కేబినెట్ ఖరారు చేసింది. జూబ్లీహిల్స్ బై పోల్ లో కాంగ్రెస్ తరపున టికెట్ ఆశిస్తున్న అజారుద్దీన్ పేరును అనూహ్యంగా ఎమ్మెల్సీగా ప్రకటించడంతో జూబ్లీహిల్స్ టికెట్ ఎవరికి ఇవ్వబోతున్నారు అనేది ఉత్కంఠగా మారింది.




## అభివృద్ధికి ఒప్పందాలు

ప్రజా గొంతుక డెస్క్ కుప్పం ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో 6 అవగాహన ఒప్పందాలు జరిగాయి. కుప్పం పరిధిలో వ్యర్థాల నుంచి సంపద కార్యక్రమం అమలు కోసం ఏజీఎస్-ఐటీసీతో ఒప్పందం చేసుకుంది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

ప్రజా గొంతుక డెస్క్ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో బీఆర్ఎస్ యూరియాపై ఆందోళన చేపట్టింది. అసెంబ్లీ సమావేశాలకు ముందు గన్‌పార్క్‌కు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెంటనే యూరియా సరఫరా చేయాలంటూ నినాదాలు చేశారు.రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం తూతూ మంత్రంగా అసెంబ్లీ పెట్టిందని కేటీఆర్ విమర్శించారు. రైతుల సమస్యలపై మాట్లాడే ఆలోచన ప్రభుత్వం చయడం లేదని%% కచ్చితంగా 15 రోజులు అసెంబ్లీ నిర్వహించాలని బీఆర్ఎస్ తరపున కేటీఆర్ డిమాండ్ చేశారు.




## 15 రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలి



ప్రజా గొంతుక డెస్క్ యూరియా కొరత, వరద బీభత్సం, విష జ్వరాలు, గురుకుల విద్యార్థుల మరణాలు, రోడ్డు సౌకర్యాలు లేకపోవడం వంటి అనేక ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని తాము 15 రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని కోరామని తెలిపారు. కానీ ప్రభుత్వం కేవలం రెండు రోజులు మాత్రమే సమావేశాలు జరపాలని నిర్ణయించిందని, దీనిని బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. ప్రజల కష్టాలను పట్టించుకోకుండా ప్రభుత్వం పారిపోయే ధోరణిని అవలంబిస్తోందని ఆయన ఆరోపించారు.

## ప్రజాతప్పిదం వల్లే ఈ పరిస్థితి

ప్రజా గొంతుక డెస్క్ వరదలపై కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ప్రజల అతి విశ్వాసంతోనే వరదల్లో చిక్కుకున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. విపత్తుల సమయంలో ప్రభుత్వం, నాయకులు ఏమీ చేయలేరని.. ప్రజలే అప్రమత్తంగా ఉండాలని వ్యాఖ్యానించారు. వర్షాలు పడుతున్న సమయంలో వరదలు తక్కువగా ఉన్నప్పుడే జనం భయటకు వచ్చి ఉంటే బాగుండేదని వెంకటరమణరెడ్డి అన్నారు.ప్రజాతప్పిదం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఎమ్మెల్యే అన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం31
ఆగస్టు 2025

# ఏసిపి చక్రపాణి కలిసిన చంటి శ్రీనులిబృందం



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి మల్కాజిగిరి డివిజన్ (ఎసిపి),అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ చక్రపాణి సార్ కి ఫోటో ఫ్రేమ్ గిఫ్ట్ ఫ్యామిలీ మెమోరీస్ ఫోటో ఫ్రేమ్ షాప్ తరపున ప్రొపెరైటర్ శాంగంటి రాజు ఇవ్వడం జరిగింది . అనంతరంగౌరవ ఏ సి పి ఎస్ చక్రపాణి సార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మీ షాపు మరింతగా అభివృద్ధి చెందాలని మీ ఫోటో ఫ్రేమ్ మరిన్ని షాపులుగా రావాలని కోరుకుంటున్నాను అన్నారు. అనంతరం పెద్దలు చంటి శీను ఆధ్వర్యంలో ఎసిపి చక్రపానికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో చెరువుగట్టు మాజీ సర్పంచి నేతకాని కృష్ణయ్య , బోడుప్పల స్థానిక పెద్దలు చంటి శ్రీనివాస్, గౌరవ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పుల దయాకర్ , చాగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ మండప నిర్మాణానికి ఎంపీ నిధులు విడుదల



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రామాజీపేట గ్రామంలోని రామాలయ గుడికి అవసరమైన కళ్యాణ మండప నిర్మాణానికి నిజామాబాద్ ఎంపీ అరవింద్ మూడు లక్షల రూపాయల నిధుల విడుదల చేశారు. ఆలయ చైర్మన్ కోల రాజుకి ప్రెసిడెంట్ కాపీని బిజెపి మండల అధ్యక్షుడు ఆకుల మహేష్ అందజేశారు.ఆలయ అభివృద్ధికి సహకరించిన ఎంపీ ధర్మపురి అరవింద్ కి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు అనుపురం సత్యం గౌడ్, బెజ్జంకి మోహన్, మాజీ ఉపసర్పంచ్ లు ఆర్మూరి నరేందర్, హరీష్ రావు, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని నరేందర్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు వట్టిమల్ల శ్రీనివాస్ ఆలయ కమిటీ మెంబర్లు ఐలేని గంగారెడ్డి, గుజ్జుల మోహన్ రెడ్డి,కోల శంకర్, శేఖర్ రెడ్డి, భీమ రెడ్డి, నాయకులు పెళ్ళికొండ రవి, గంగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు

# గణేష్ నిమజ్జనానికి పగడ్బందీగా ఏర్పాట్లు కలెక్టర్ రాహుల్ రాజ్



ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 30 )అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం జరిపేందుకు అవసరమైన ఏర్పాటను పగడ్బందీగా చేపట్టాలని జిలా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస్ రావు తో కలిసి వినాయక నిమజ్జనం జరిగే మెదక్ మండలం కేంద్రంలో కోమటూరు చెరువును సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జనం పాయింట్ల వద్ద రక్షణ కంచెలు, లైటింగ్, క్రేన్లు, ఏర్పాటు చేయాలని సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, నిమజ్జనం ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం, విద్యుత్ అంతరాయం కలిగినట్లయితే ఇబ్బందులు తలెత్తకుండా జనరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఘాట్ వద్ద పోలీస్, మున్సిపల్ సిబ్బంది, గజఈతగాల్లతో పాటు వాటంటీర్లను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మణ్ బాబు,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్, సిఐ రాజశేఖర్ రెడ్డి, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ లోనే నార్మల్ డెలివరీ చేసిన అంబులెన్స్ సిబ్బంది



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన బోయ రమ్య వయస్సు 22 పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా రమ్యను చౌటుప్పల్ గవర్నమెంట్ హాస్పిటల్ నుండి హైదరాబాద్ కోటి హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గం మధ్యలో మహిళకు పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ లోనే నార్మల్ డెలివరీ అంబులెన్స్ సిబ్బంది ఈఎం టీ లింగయ్య పైలాట్ వెంకటేష్ గర్భిణీకి సుఖ ప్రసవం అయ్యే విధంగా వైద్యం అందించారు మహిళ మొదటి కాన్పులో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది తల్లి బిడ్డలు ఇద్దరు క్షేమంగా ఉండడంతో మహిళా కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



# నాలాల ఆక్రమణతోనే ప్రజలకు వరద కష్టాలు..

నాళాలు ఆక్రమించి కట్టడాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి..మాస్టర్ ప్లాన్ లో ఉన్న విధంగా నాళాల వ్యవస్థను పునరుద్ధరించాలి..కామారెడ్డి. ప్రజాగొంతుక. న్యూస్. కరుణాకర్.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా నుండి జీవదాన్ పాఠశాలకు వెళ్లే దారిలో గల 40 ఫీట్ల పొడవైన నాలాను ఆక్రమించి అక్రమ కట్టడాలు కట్టారని దీనివల్లనే వర్షాలు పడినప్పుడు రోడ్లపైన నీళ్లు నిలిచిపోయి ఆ నీళ్లే ఇళ్లలోకి వచ్చి ప్రజలు ముంపు బారిన పడే విధంగా చేస్తున్నాయని కామారెడ్డి శ్రేయస్సును ఆకాంక్షించే ప్రజలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. మాస్టర్ ప్లాన్ లో ఉన్న విధంగా 40 ఫీట్ల రోడ్డు ఎక్కడ ఉందని ప్రశ్నించారు.జిల్లా కలెక్టర్ మరియు యంత్రాంగము ఒకసారి సందర్శించి 40 ఫీట్ల నాలాలలో ఎలాంటి ఆక్రమణలు జరిగాయో చూడాలి అని అన్నారు.వర్షాలు పడ్డప్పుడు మాత్రమే స్పందించే యంత్రాంగము దీనికి కారకులైన వారి పైన చర్యలు తీసుకోవడంలో విఫలమైంది ప్రత్యక్ష నిదర్శనంగా నాలాపైన పెద్ద పెద్ద భవనాలు కట్టినట్టుగా కనిపిస్తున్నప్పటికీ ఆ వైపు తొంగి చూడడానికే అధికార యంత్రాంగము భయభ్రాంతులకు గురి అవుతున్నారు.కోట్లాది రూపాయల ఆస్తి నష్టం నేడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో సంభవించింది దానికి ప్రత్యక్ష పరోక్ష కారకులు అధికార యంత్రాంగమే ఇప్పటికైనా చిత్తశుద్ధితో మాస్టర్ ప్లాన్ లో ఉన్న విధంగా నాలాలను ఒకసారి ప్రత్యక్షంగా తనిఖీ చేసి ఆక్రమించిన వాటి యొక్క భవనాలను తొలగించినట్లయితే భవిష్యత్తులో కామారెడ్డికి ఎంతో ముప్పును తప్పించిన వారవుతారు దీనికి ప్రతి ఒక్కరు బాధ్యత వహించి కామారెడ్డి అభివృద్ధిని కాంక్షించే ప్రజల సమస్యలను తొలగించే వారిగా ముందుకు రావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అభివృద్ధిని ఆకాంక్షించే ప్రజలు పాల్గొనడం జరిగింది.

# సమయపాలని పాటించని ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ కొరడా





ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 30) ఉద్యోగులందరూ బాధ్యతగా పనిచేసినప్పుడే శాఖల పనితీరు మెరుగుపడి ప్రజలకు ఉత్తమ సేవలో అందించినవారు అవుతామని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖలు కార్యాలయాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు రెవిన్యూ కార్యాలయంతో పాటుఅవుట్వాడ్ ఇన్వార్డ్ సెక్షన్, ఖజానా శాఖ కార్యాలయం, ఎన్.ఐసి కార్యాలయం తనిఖీ హాజరు పట్టికని పరిశీలించి 11:30 అవుతున్న కొంతమంది సిబ్బంది విధులకు రాలేదని ఈ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్.ఐసి కార్యాలయ పనితీరు బాగోలేదని అధికారి విధుల్లో ఉండాల్సిన ఉద్యోగి కలెక్టర్కు సమాచారం ఇవ్వకుండా సెలవు పై వెళ్ళటం పై అసహనం వ్యక్తం చేశారు మెమో జారీ చేయాలని డిఆర్ఓ ఆదేశించారు. ఖజానా శాఖ కార్యాలయం తనిఖీ చేస్తూ పెన్షన్ మంజూరులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు , ఖజానా శాఖ కార్యాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.సిబ్బంది హాజరు పట్టిక పరిశీలిస్తూ సమయపాలన పాటించని ఉద్యోగులపై మెమో లు జారీ చేయాలన్నారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ తమ కర్తవ్య బాధ్యత లను చిత్త శుద్ధితో నిర్వహించాలని , ఉదయం 10:30 కల్లా కార్యాలయాలకు చేరుకుని క్రమశిక్షణగా విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో బాధ్యతారాహిత్యం తగదు అన్నారువివిధ శాఖల అధికారుల ఉన్నతాధికారుల ఆదేశాలు బేకాతర చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, ఏవో యూనస్, కలెక్టరేట్ కార్యాలయ అకౌంటెంట్ పరమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనమునకు, సోలార్ పంప్ సెట్ ద్వారా కుళాయి ఏర్పాటుచేసిన కాంగ్రెస్ యూత్ నాయకులు: సత్తుపల్లి ఆగష్టు 30,






ప్రజా గొంతుక న్యూస్ :సత్తుపల్లి మండలం, సిద్దారం గ్రామం లో కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో సోలార్ పొంపుసెట్ ద్వారా మంచినీటి కొళాయి మరియు పల్లె ప్రకృతి వనముకు నీటి సరఫరా ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నాయకులు మట్టా, చెన్నారావు, మాట్లాడుతూ,సోలార్ పంప్ సెట్ అనేది సౌర విద్యుత్తును ఉపయోగించి నీటిని తోడే పంపు వ్యవస్థ. ఫోటోవోల్టాయిక్, ప్యానెల్స్ ద్వారా సూర్యరశ్మిని విద్యుత్తుగా మార్చి, ఆ విద్యుత్తుతో మోటారును నడుపుతుంది, తద్వారా బోరు బావులు లేదా ఉపరితలాల నుండి నీటిని పైకి తోడుతుంది. రైతులు డీజిల్ లేదా గ్రిడ్ కరెంటుపై ఆధారపడకుండా నీటిపారుదలకు ఇది ఒక సమర్థవంతమైన, ఆకుపచ్చ ప్రత్యామ్నాయం. ఈ నీటి పైపులైను ప్రజల కు అలాగే పల్లె ప్రకృతి వనం కు సోలార్ పంపు సెట్ ఉపయోగపడుతుందని, తెలియజేశారు. కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మట్ట చెన్నారావు, గొళ్ళమూడి కృష్ణయ్య, నక్క ఆదినారాయణ, నల్లంటి బ్రమ్మం, సిద్దారం గ్రామపంచాయతీ మల్టీపర్పస్ సభ్యులు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గణేష్ ని కృప కటాక్షాలు మనందరిపై ఉండాలని కోరుకుంటున్నాను.. బిజెపి జిల్లా నాయకులు గాలి సంపత్ యాదవ్





మేడ్చల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి గణనాధుని నవరాత్రి వేడుకల్లో భాగంగా మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రగతి నగర్ కాలనీలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ బిజెపి జిల్లా నాయకులు గాలి సంపత్ యాదవ్ తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగినది. అనంతరం ప్రగతి నగర్ కాలనీలోని పెద్దలు శ్రీ కృష్ణ కిషోర్, నరసింహారెడ్డి, గంగానాయక ఈసీఐఎల్ఎంఎస్ ఉపాధ్యక్షులు, సంగారెడ్డి ల ఆహ్వానం మేరకు గణేష్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూ.. వినాయక చవితిని సందర్భంగా ప్రతి ఒక్క కుటుంబాలకు గణనాధుని యొక్క కృప కటాక్షాలు ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. తధానంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు, తదుపరి కాలనీవాసులు నూతన డైరీని బహుకరించారు, ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు బిలకంటి ధర్మేందర్, ప్రధాన కార్యదర్శి తడక కృష్ణ, కాలనీవాసులు చిటుకల నరసింహారెడ్డి, ఒ. కృష్ణ కిషోర్, వెంకట్ ప్రసాద్, సంతోష్, విశ్వనాథ్, గంగా నాయక, ఆగస్త్యా ప్రైమస్ అపార్ట్మెంట్ మహిళా మణులు తదితరులు పాల్గొనడం జరిగింది.




# గ్రామ సమస్యలను పరిష్కారించండి

గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేసిన సీపీఎం ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ కు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నాయకులు వినతి పత్రం సమర్పించారు.గ్రామంలోని రహదారులు డ్రైనేజీ వ్యవస్థ విద్యుత్ సమస్యలు మురుగునీటి పారుదల వంటి అనేక సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.అలాగే పేదలకు ఇల్లు,రేషన్ కార్డులు, పింఛన్లు విద్యార్థులకు సౌకర్యాలు అందించాలని పబ్లిక్ హెల్త్ సదుపాయాలు మెరుగుపరచాలని తాగునీటి సమస్యలను తీర్చాలని కోరారు.ప్రజల మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని, గ్రామ అభివృద్ధి అవసరమైన చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను పార్టీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి రత్నం శ్రీకాంత్, అంతటి అశోక్, బోయ బాల నరసింహ,సిద్ధగోని శ్రీకాంత్, కడగంచి రాములు, నక్క లింగస్వామి, రోడ్డ శివకుమార్,గుడ్డేటి.పాపయ్య,గుడ్డేటి.సుర్జిత్, రాజ్ పెరియార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఆర్కే హాస్పిటల్ మరియు కామినేని హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో పల్లె పల్లె కి వైద్యం కార్యక్రమంలో భాగంగా చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 123 వ,ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.ప్రజలకు సేవ చేసే వ్యక్తులకు (మున్సిపల్ సిబ్బందికి) వైద్య శిబిరం నిర్వహించడం మంచి పరిణామం రాజగోపాల్ రెడ్డి అన్నారు.చావా ఫౌండేషన్ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు ప్రభుత్వమే అన్ని చేయాలంటే కాదు,ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ తోటి సామాజిక కార్యక్రమాలు చేయాలి.మా తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేస్తున్నాముచావా ఫౌండేషన్ కి మా ఫౌండేషన్ తరపున మా ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుంది.నేను శాసనసభ్యుడుగా కాకుండా ఒక స్నేహితుడు లాగా,వ్యక్తిగా సహాయం చేస్తా పదవి అనేది శాశ్వతం కాదు,కానీ మన వ్యక్తిత్వం సేవ చేయాలని గుణం ఉండడం శాశ్వతం.సేవ చేయాలనే గుణం పుట్టిన నాటి నుండి మరణించే వరకు ఉంటుంది.కానీ పదవి ఉండదని మ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఆర్డీఓ శేఖర్ రెడ్డి,ఎమ్మార్ో దీరుబాయి,మాజీ మున్సిపల్ ఛైర్మెన్ వెన్ రెడ్డి రాజు,మున్సిపల్ కమిషనర్ వెంకట్ రామ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ మాజీ కౌన్సిలర్ సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వార్డుల్లో ఓట్లు స్పష్టంగా లేవు



గుర్తింపు పొందిన పార్టీలకు వార్డు వైస్ ఓటర్ లిస్ట్ ఇవ్వాలిఅసెంబ్లీ, పార్లమెంట్‌లో ఓటేసినవారికి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓట్లు లేవా?ఓటర్ లిస్ట్ సవరణకు సమయం ఇవ్వాలని బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్ డిమాండ్ షాద్ నగర్. ప్రజా గొంతుక ఫరూక్‌నగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బన్సీలాల్ అధ్యక్షతన నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో గ్రామపంచాయతీ ఎన్నికల ఓటర్ జాబితా సవరణపై విస్తృతంగా చర్చ జరిగింది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, బిఎస్పీ, సిపిఎం, తెలుగుదేశం తదితర పార్టీల ప్రతినిధులు పాల్గొని అభ్యంతరాలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ %-%వార్డుల్లో ఓట్లు స్పష్టంగా లేవు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసినవారు గ్రామపంచాయతీ ఎన్నికల జాబితాలో లేకపోవడం ఆందోళనకరం. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు వార్డు వైస్ ఓటర్ లిస్ట్ ఉచితంగా ఇవ్వాలి. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడికి ఓటు హక్కు కల్పించాలి. కానీ బిఎల్ఓల నిర్లక్ష్యం వల్ల పలువురికి ఓటు హక్కు లేకుండా పోయింది" అని పేర్కొన్నారు.వెలిజర్ల, కమ్మదనం గ్రామాల్లో ఓటర్ల జాబితాలో భారీ తప్పిదాలు జరిగాయని ఆయన తెలిపారు. ఉదాహరణకు వెలిజర్ల గ్రామపంచాయతీ 8వ వార్డులో ఉండాల్సిన ఓటర్లు తప్పుగా 10వ వార్డులో చేర్చారని, 10వ వార్డులో 2331 నుంచి 2348 వరకు ఉన్న ఓటర్లు గతంలో 7వ వార్డుకు చెందినవారని సాక్ష్యాలతో చూపించారు. "ఒకే వార్డులో ఉండాల్సిన ఓటర్లు రెండు వార్డులు దాటి పక్క వార్డులోకి ఎలా వెళ్లారు? ఇలా తప్పులతో కూడిన జాబితా ఆధారంగా ఎన్నికలు జరపడం అసాధ్యం" అని ప్రశ్నించారు.పంచాయతీ కార్యదర్శులు, బిఎల్ఓలు రాజకీయ పార్టీల నేతలతో కలిసి పని చేసి ఉంటే ఈ తప్పులు జరగేవి కావని ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా పారదర్శకంగా సవరణలు చేసి, గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరగడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు దొడల వెంకటేష్ యాదవ్, సిపిఎం నాయకులు పి. శీను నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాట్లవత్ లక్ష్మణ్ నాయక్, బిఎస్పీ మండల అధ్యక్షుడు శివగల ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీఓ జయంత్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెడిసిన్ లో గోల్డ్ మెడల్ సాధించిన అక్షయ్ కుమార్

మారుమూల ప్రాంతవాసి కుల్కచర్ల మాజీ సర్పంచి డాక్టర్ జానకిరామ్ తనయుడు జర్మనీలో గోల్డ్ మెడల్ సాధించడం గొప్ప విషయం.డాక్టర్ జానకిరామ్ చౌహన్.

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన మారుమూల ప్రాంతవాసి కులకచర్ల మాజీ సర్పంచిగా గతంలో విధులు నిర్వహించిన డాక్టర్ జానకిరామ్ చౌహన్ తన కుమారుడిని ఉన్నత స్థాయిలో చూడాలనె దృఢ సంకల్పంతో విదేశాల్లో విద్యను అభ్యసించడానికి పంపినారు.తండ్రికి తగ్గ తనయుడిగా మూడవత్ అక్షయ్ కుమార్



జర్మనీలోని క్యూవ్ మెడికల్ యూనివర్సిటీలో విద్యను అభ్యసించి మెడిసిన్ పూర్తి చేసుకొని గోల్డ్ మెడల్ సాధించడం గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు అలవాటు పడి అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులు పడిన కష్టాన్ని తమ పిల్లలు పడకూడదని ఉద్దేశంతోటి కష్టపడి తమ పిల్లల్ని ఉన్నత విద్యను అభ్యసించే మార్గాన్ని ఎంచుకొని విదేశాల్లో చదివిస్తున్నారు.తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చడంలో ముందు వరసలో ఉన్న మూడవత్ అక్షయ్ కుమార్ మెడిసిన్ లో గోల్డ్ మెడల్ సాధించి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.విదేశాల్లో మెడిసిన్ విద్యను పూర్తి చేసుకుని స్వదేశానికి తిరిగి వచ్చి,స్వదేశంలో ఉన్న ప్రజలకు తమ యొక్క సేవలను అందిస్తానని అక్షయ్ కుమార్ భావించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.గత సంవత్సరం భారత ప్రధాని నరేంద్ర మోడీ జర్మనీ పర్యటనలో క్యూవ్ యూనివర్సిటీని సందర్శించినప్పుడు అక్షయ్ కుమార్ ప్రధానిని కలిసి భారతదేశానికి చెందిన నేను మెడిసిన్ విద్య పూర్తి చేసుకొని స్వదేశ ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ఈ విద్యను అభ్యసిస్తున్నానని తెలిపారు. వెంటనే ఆ మాటలు విన్న భారత ప్రధాని నరేంద్ర మోడీ అక్షయ్ కుమార్ ని అభినందించారు.

# సైర్య విహారం చేస్తున్న వీధి కుక్కలను చూసి, భయంతో వణుకుతున్నప్రజలు :సత్తుపల్లి ఆగష్టు 30,

ప్రజా గొంతుక న్యూస్ :ట్వల్వ్ టీమ్ భయంతో వణుకుతున్న మర్లపాడు,ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామ వ్యాపార కూడలిలో ప్రజలు ట్వల్వ్ టీమ్ గా ఏర్పడి ఎవరని కరవకుండా అరుస్తూ సైర్య విహారం చేస్తున్న వీధి కుక్కలను చూసి భయంతో వణుకుతున్న దుస్థితి ఏర్పడింది.ప్రధాన రహదారిపై వెళ్లే వాహనాలకు అడ్డంకిగా



మారాయి వాహనాల వెంట పడుతున్న పరిస్థితి ఉంది. వాహనదారుల వెంట పడుతున్న నేపథ్యం ఉంది వాహనదారులు కాళ్ళు తమ ద్విచక్ర వాహనాల ఆయిల్ ట్యాంక్ పై పెట్టుకొని మరి వెళ్తున్న స్థితి ఉంది.ప్రభుత్వం అధికారులు స్పందించి వీధి కుక్కలను సంరక్షించే కేంద్రాలకు తరలించి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.




# సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో,

## ప్రజా సమస్యలపై, సర్వే :సత్తుపల్లి ఆగష్టు 30,

ప్రజా గొంతుక న్యూస్ :కొత్త లంకపల్లి గ్రామపంచాయతీ. సమస్యలకు నిలయం. సిపిఎం సర్వేలో వెల్లడి. తక్షణమే పరిష్కారం చేయండి సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్ రావు డిమాండ్.పెనుబల్లి, ఖమ్మంజిల్లా పెనుబల్లి మండల పరిధిలోని లంకపల్లి గ్రామ సీపీఎం శాఖ ఆధ్వర్యంలో కొత్తలంకపల్లి గ్రామపంచాయతీలో ప్రజా సమస్యలపై సర్వే చేశారు. అనేక సమస్యలతో ప్రజలు అల్లాడిపోతున్నారు, కొత్తలంక పల్లి గిరిజనుల నివాసం ఉంటున్న ప్రాంతానికి మంచినీళ్లు ట్యాంక్ ద్వారా రాకుండా ఇబ్బందులకు గురవుతున్నారు, చెత్తాచెదారం రోడ్డు పక్కన వేయక వలన చెడు వాసన చెడు దుర్వాసనకు జబ్బులను భారీన పడుతున్న ప్రజలు, గిరిజన పిల్లలు చదువుకుంటున్న పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరింది. సుందరయ్య కాలనీ మురికి నీటితో నిండిపోయినది, దీని వలన అనేక అంటూ వ్యాధులు సంభవిస్తున్నాయి. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని, గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం నాయకత్వాన ధర్నా నిర్వహించి, గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఈ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ, కొత్తలంక పల్లి గ్రామపంచాయతీ పరిధిలో సమస్యల తక్షణమే పరిష్కారం చేయాలని, అధికారులు వెంటనే స్పందించాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తిరుపతిరావు పాల్గొని మాట్లాడుతూ, మంచినీటి సమస్య మురుగునీటి సమస్య చెత్తాచెదారం సమస్యలను పరిష్కారం చేయటంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారని, గ్రిడ్జ్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తక్షణమే పరిష్కారానికి కొనుకోవాలని, గత ఐదు సంవత్సరాల నుంచి వాటర్ ట్యాంక్ పనిచేయకపోతే అధికారులు నమ్మకండిగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో: సిపిఎం మండల కమిటీ సభ్యుడు తడికమళ్ళ చిరంజీవి, పోతిని కొరయ్య, పోతన బుచ్చాలు, చిలక రమణ, కాలసాని శ్రీనివాసరావు, గుడిమెట్ల బాబు, పోతిని సత్యనారాయణ,గొల్లమందల సరస్వతి,సర్దార్,వట్టిగ బజార్, పి. లక్ష్మయ్య, రేసు పద్మ, చిలకా రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ టేకు కలప పట్టివేత

వెంకటాపురం ఆగస్టు 30 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్:ములుగు జిల్లావెంకటాపురం ఫారెస్ట్ డివిజన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న టేకు కలప దుంగలను అటవీ అధికారులు పట్టుకున్నారు. శుక్రవారం రాత్రి నమ్మదగిన సమాచారం మేరకు రామచంద్ర పురం గ్రామం వద్ద ఐచర్ వ్యాన్ను అటవీ సిబ్బంది ఆపి తనిఖీ చేశారు. వాహనంలో 20 టేకు దిమ్మలు దొరికాయి. వాటి విలువ సుమారు రూ.8 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. స్వాధీనం చేసుకున్న టేకు దిమ్మలు, వాహనాన్ని వెంకటాపురం ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు. ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ ధ్వాలియా తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి, తదుపరి చర్యలు చేపడతామన్నారు. ఈ దాడిలో రామచంద్రపురం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వంటకాల




శ్రీనివాసరావు, వెంకటాపురం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ దేవా, బీట్ ఆఫీసర్ లక్ష్మణ్ దాస్, బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుమార్ మృతిపై సంతాపం వ్యక్తం చేసిన డాక్టర్ తాటికొండ రాజయ్య

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామానికి చెందిన గొట్టముక్కల కుమార్ ఆకస్మికంగా మృతిచెందడం పట్ల తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఈ నేపథ్యంలో శనివారం ఆయన నారాయణగిరి గ్రామానికి చేరుకొని గొట్టముక్కల కుటుంబ సభ్యులను ప్రత్యక్షంగా కలుసుకుని పరామర్శించారు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి ఈ



కష్టసమయంలో పార్టీ తరపున మరియు తన వ్యక్తిగతంగా పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు గణనీయ సంఖ్యలో పాల్గొని సంతాపం తెలిపారు....

# మద్దికుంట కిసాన్ సంఘ్ అధ్యక్షులు చింత. రాజిరెడ్డి (రాజు )ఆధ్వర్యంలో ఘనంగా రైతు దినోత్సవం.

రామారెడ్డి ప్రజగొంతుక న్యూస్. కరుణాకర్ కామారెడ్డి జిల్లా. రామారెడ్డి మండలం. మద్దికుంట గ్రామం లో భగవాన్ బలరాం కృష్ణుడు ఫోటో కు దండ వేసి అనంతరం. జెండా ఎగారావేశారు. అధ్యక్షులు. రాజిరెడ్డి మాట్లాడుతు.




భారతీయ కిసాన్ సంఘ్. రైతులకు అన్ని వెళ్లాలో సహాయం చేస్తదని తెలిపారు. రైతులకు ఎ సమస్య వచ్చిన వెంటనే స్పందించి సమస్య ను పరిష్కారం చేస్తామని తెలియజేశారు. ఈ. కార్యక్రమం లో. కార్యదర్శి. లింబాద్రి. ఆర్. రాజేంద్ర ప్రసాద్ ఉప అధ్యక్షులు. నారాయణ. జిల్లా. కమిటీ. మెంబర్. కె. రాజశేఖర్. ఇతర నాయకులు. మరియు రైతులు. డి.రాజేందర్. లక్ష్మారెడ్డి. వి. డి. సి. కొడగాండ్ల. రాజయ్య.బీజేపీ. గ్రామ. అధ్యక్షులు. ముత్యాల. రాజు ముదం. స్వామి. శేఖర్. జె. మాణిక్యారెడ్డి. కుమ్మరి. రమేష్. తోట. రాములు. ఇతరులు. పాల్గొన్నారు పార్టీలు. వేరైనా. రైతులు అంత ఒకటే. అని చాటి చెప్పారు

# గణపతి ఉత్సవాలకు మైక్ సెట్ అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 30 :మెదక్ జిల్లా.చేగుంట మండలం, శనివారం చందాయపేట గ్రామంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ గ్రామంలో ని ఎల్లమ్మ గడ్డ కాలనీ వాసులు అడగగానే వెంటనే మాట ఇచ్చిన ప్రకారం మారుతి అసోసియేషన్ చందాయిపేట గారికి గణపతి ఉత్సవాలకు గ్రామప్రజల ఆశీర్వాదంతో ని సుమారు 9500 వేల




రూపాయలు సెట్ హాంప్లివేర్ పుంగి సౌండ్ బాక్స్ మైక్ సెట్ ను బహుకరణ సభ్యులకు తలారి రమేష్,జింక స్వామి కి అందజేయడం చేయడం జరిగింది.

# మొదటి ప్రమాద హెచ్చరిక జారీ.. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 46.00 అడుగులకు చేరుకున్నది . ప్రస్తుతం 9,32,288 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో గోదావరిలో




మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.గోదావరి నది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు . వరద పరిస్థితులను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నదని, ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు.ప్రజలు రక్షణ చర్యల్లో సహకరించాలని, అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ కోరారు.అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ నెంబర్లకు సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.



# గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్

నిజాంపేట్ ఆగస్టు 30 ( ప్రజా గొంతుక )గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ టెంపుల్ బస్ స్టాప్ అచటెస్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,నిజాంపేట్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి,సీనియర్ నాయకులు కోలన్ సునీల్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి వీరేష్, అన్నదాతలు శ్రీమతి కోలన్ లక్ష్మి నరసమ్మ, శ్రీ కోలన్ యాదిరెడ్డి పుణ్య దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచటెస్ యూత్ అసోసియేషన్ సభ్యులు స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం31
ఆగస్టు 2025



# జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని...

జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ కుమార్ అధికారులను ఆదేశించారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పెండింగ్ ఆయకట్టు భూ సేకరణ పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (కుడి కాలువ) భూసేకరణ పనుల ను వేగవంతంగా ఎటువంటి ఆల స్యం లేకుండా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. భూసేకర ణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే రైతులకు నోటీసులు అందజేయ బడినందున, భూము లుకో ల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద 99/బి, 100 ప్యాకేజీలకు అనుగుణంగా మంజూరైన చెక్కుల ను పూర్తిస్థాయిలో పంపిణీ చేయా లని అన్నారు. రైతులకు బకాయి లేని విధంగా మొత్తం పరిహారం చెల్లింపులు పూర్తిచేయాలని ఆదేశించారు. చెక్కులు స్వీకరిం చేందుకు నిరాకరించిన రైతులను ఒప్పించి,ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించి, భూసేకరణను వేగవం తం చేయడానికి రెవెన్యూ,ఇరిగేషన్ శాఖలు కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు,ఇరిగేషన్ ఎస్.ఈ రహీముద్దీన్,ఇరిగేషన్ శాఖ డి ఈ, ఏ ఈ లు,గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్,ధరూర్ తహసిల్దార్ నరేందర్,తదితరులు పాల్గొన్నారు

# చెన్నారావుపేట మండల కేంద్రంలో

బీ ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట రైతు ధర్నా కార్యక్రమము.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 30 ఆగస్టు 2025. ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గత రెండు నెలలుగా రైతులు యూరియా కోసం ఎదురు చూస్తున్నారని, పంటలకు సరైన సమయంలో అందించవలసిన ఎరువులు దొరకక రైతులు క్యూ లైన్ లలో కుటుంబాలతో సహా నిలబడుతున్నారని, రైతులకు 2 లక్షల రుణమాఫీ అని చెప్పి మోసం చేశారని,40% మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదని , 2 లక్షలకు పైబడి బాకీ ఉన్నా రైతులు బ్యాంకులలో పుస్తెలు కూదపెట్టి అప్పును కట్టారని, ఆ రైతులకు 2 లక్షల రుణామాఫీ వెంటనే చెల్లించాలని,సన్న వడ్లకు క్వింటాకు అ 500 రూపాయలు బోనస్ అని చెప్పి మూడు నెలలు అవుతుందని, వడ్లు అమ్ముకున్న కాంగ్రెస్ నాయకులు కమిషన్ తీసుకున్నారని,మూడు నెలలు అయినా 500 రూపాయల బోనస్ ఇవ్వలేదని, చెన్నారావుపేట మండలంలోని 2 వేల 3 వందల 11 మంది రైతులకు 5 కోట్ల 96 లక్షల బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉన్నదని,నర్సంపేట నియోజకవర్గం లో 28 వేల 500 మంది రైతులకు 29 కోట్ల 50 లక్షల రూపాయలు బాకీ ఉన్నారని,యురియా కు దిక్కు లేదని, యూరియా గురించి సమీక్షించే నాథుడే లేడని,జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించే మంత్రులు గాని, ముఖ్యమంత్రి గానీ ఒక్కరు కూడా రైతుల పక్షాన ఆలోచి%శీ%చే పరిస్థితి లేదని,పత్తి పంటకు, వరి పంటకు, మొక్కజొన్న పంటకు, సకాలంలో యూరియా వాడితేనే ఎదుగుదల ఉంటుందని, తర్వాత యూరియా వాడితే కు ఉపయోగం లేదని, మానసిక ఒత్తిడికి రైతులు గురి అవుతున్నారని, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు, మంత్రులు, చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ సమస్యలను నెరవేర్చి సమీక్ష నిర్వహించి ఎక్కడైతే యూరియా కొరత ఉందో అక్కడికి వెంటనే యురియా సరఫరా ప్రారంభించాలని , రుణమాఫీ సంపూర్ణంగా పూర్తి చేయాలని, 500 వందల బోనస్ వెంటనే చెల్లించాలని, రాష్ట్రంలో రైతులకు 1266 కోట్ల రూపాయలు బాకీ ఉన్నారని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో 258 కోట్ల రూపాయలు బాకీ ఉన్నారని,ప్రస్తుతం వరంగల్ జిల్లాలో 66 కోట్ల రూపాయలు బాకీ ఉన్నారని, బాకీ వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపిటిసిలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు, కార్యకర్తలు పాల్గొన్నారు.












# కట్టుబాట్లు లేని వీరుడుప్రభుదయాల్

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 30 / భద్రాద్రి కొత్తగూడెం ఆయనో ప్రభుత్వ ఉపాధ్యాయుడు. నిబద్ధతకు, నిజాయితీకి ప్రతీక. 33 సంవత్సరాల సుదీర్ఘ సేవా కాలంలో అత్యవసరమైతే తప్ప సెలవు తీసుకోలేదు. సమయపాలనలో ఎల్లప్పుడూ ముందుండేవారు, పాఠశాలకు అందరికంటే ముందుగా వచ్చి, అందరి తర్వాతే వెళ్లేవారు. తన జీతంలో కొంత భాగాన్ని నిరుపేదలకు సహాయం చేయడానికి కేటాయించడం ఆయనకు అలవాటు. పదవీ విరమణ సమయంలో కూడా ఎలాంటి ఘనమైన వేడుకలు, సన్మానాలు లేకుండా, తన స్వగ్రామంలో ఒక పేద మహిళకు ఇల్లు నిర్మించే పనిలో నిమగ్నమయ్యారు. చిన్నతనంలో పేదరికం, కష్టాలు ఎదుర్కొన్న ప్రభుదయాళ్, వాటిని జీవిత పాఠాలుగా నేర్చుకున్నారు. అదే స్ఫూర్తితో, విద్యార్థులు అలాంటి ఇబ్బందులు పడకూడదని ఆకాంక్షించారు. తన శక్తి మేరకు విద్యార్థులకు, ఆపదలో ఉన్నవారికి నిరంతరం సహాయం చేశారు. అనేక ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దిన ఆయనకు 'జ్యూవెల్ ఆఫ్ ఇండియా', 'బెస్ట్ ఎడ్యుకేటర్', 'బెస్ట్ ఆఫీసర్', 'బెస్ట్ ప్రిన్సిపాల్' వంటి పురస్కారాలు లభించాయి. అయినా, ఎప్పుడూ ఒదిగి ఉండే వ్యక్తిత్వం ఆయన సొంతం. రాష్ట్రస్థాయి ఉత్తమ హెచ్ఎం అవార్డు కోసం దరఖాస్తు చేసుకోనప్పటికీ, ఆయన పనితీరును గుర్తించిన ఉన్నతాధికారులు ప్రత్యేక జీవో ద్వారా ఆ అవార్డును అందించారు. ఆ బహుమతిగా లభించిన రూ.10 వేలను తిరిగి ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేసి, ఆయన ఔదార్యం చాటుకున్నారు. ప్రభుదయాళ్, తన వృత్తిని కొనసాగిస్తూనే, విద్యాపరమైన రచనలు, పరిశోధనలు చేశారు. ఈ గొప్ప ఉపాధ్యాయుడు ఈ శనివారం ఎలాంటి హడావుడి లేకుండా సాదాసీదాగా పదవీ విరమణ చేసుకోనున్నారు. అవసరమైనప్పుడు చేసే సహాయంలో లభించే తృప్తి మరే విధంగానూ ఉండదని ఆయన అంటారు.



# పరిష్కార దీశలో రాష్ట్ర ప్రభుత్వం

మెదక్ కాంగ్రెస్ నాయకులు ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 30 )గత రెండు మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మెదక్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రోడ్లు వంతెనలు కూలిపోవడం జరిగింది, మరియు రాజపేట్ గ్రామానికి చెందిన ఇద్దరు మృతి వాత పడ్డారు, వరద బాధితులను ఆదుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి గారికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారికి స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌కీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు మాజీ ఎమ్మెల్యే గారికి ప్రత్యేక ధన్యవాదాలు,వరద బాధితులకు స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది, మరియు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆదుకోవడం జరుగుతుందని బాధితులకు భరోసా ఇవ్వడం జరిగింది, వరద బాధితులను ఆదుకున్నందుకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు ప్రభుత్వ యంత్రాంగం తో పాటు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుమెదక్ జిల్లాలో పర్యవేక్షించడం జరిగింది, ఎస్ డి ఆర్ ఎఫ్. ఎన్ డి ఆర్ ఎఫ్. ఫైర్, రెవెన్యూ, రోడ్లు మరియు భవనాల శాఖ, విద్యుత్ శాఖ, మున్సిపల్ శాఖ గ్రామపంచాయతీ సిబ్బంది పత్రికా విలేకరులకు ప్రత్యేక ధన్యవాదాలు, ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆఫీస్ ముల్సాబ్, మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీల్లశంకర్, మైనార్టీ నాయకులు ముజీబ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవుల తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ.

పేదవారి సొంతింటి కలను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం. ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి మంజూరు పత్రాలు అందజేత. డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో అంగడి బజార్ 13వ వార్డ్ లో ఎండీ మున్ని బేగం నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ డిసిసి అధ్యక్షులు,పరిగి శాసనసభ్యులు డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారంగా డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఆనందం స్థానిక కాంగ్రెస్ నాయకులుతో కలిసి నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారి సొంతింటి కలను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంకు అదేవిధంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ఋణపడి ఉంటామని నిరుపేద కుటుంబాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తమ్మలి రాంచెంద్రయ్య,మాజీ సర్పంచ్ కడుమూరి బాల్ రెడ్డి,మాజీ వార్డ్ మెంబెర్,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్,రాంరెడ్డి,భైరం లక్ష్మి,లింగం గారి రాములు,గుడిసె అంజిలయ్య, భైరం భీమయ్య,యాదయ్య,పాషా, అజామ్ ఉన్నారు.



# పంట పొలాల్లో తగు జాగ్రత్తలు పాటించాలి

వ్యవసాయ సహాయ సంచాలకులు విజయనిర్మల ప్రజా గొంతుక (పాపన్నపేట ఆగస్టు 30) పాపన్నపేట మండలంలోని ఆరేపల్లి, ఎల్లాపూర్ గ్రామాల్లో వ్యవసాయ సహాయ సంచాలకులు విజయనిర్మల , మండల వ్యవసాయ అధికారి నాగ మాధురి,వ్యవసాయ విస్తరణ అధికారులు జనార్ధన్, అభిలాష్, ఆసిఫ్ వివిధ గ్రామాల్లో ముంపుకు గురైన పంటల యొక్క పరిస్థితి ని పర్యవేక్షించారు. ఇంకా కొంత నీరు నిల్వ ఉన్న పంట పొలాల్లో తగు జాగ్రత్తలు పాటించాలని వారు వివరించారు.

# నీట మునిగిన వరి పంట పొలాలు .



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 30: మెదక్ జిల్లా. శివంపేట మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరి పంట పొలాలు నీట మునగరంతో రైతన్నలు నష్టపోవడం జరిగింది. భాషకు నీరు చేరడంతో వరి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వ అధికారులు మండలంలో ఏ మేరకు పంట నష్టం జరిగిందని అంచనా వేసి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు అక్క మల్ల మేకర్ యాదవ్ అన్నారు. అలాగే యూరియా కొరత సమస్యను తీర్చాలని డిమాండ్ చేశారు. సకాలంలో రైతులకు యూరియా అందించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది.



# బాలాపూర్ మహా గణనాథుని సేవలో... చిక్కిరి శ్రీకాంత్

జర్నలిస్టు చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో.. ఆలయ కమిటీ అధ్యక్షుడికి సన్మానం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహా గణనాథుని... సీనియర్ జర్నలిస్టు చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో.... జర్నలిస్టులతో పాటు కలిసి.. బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు.. కళ్లెం నిరంజన్ రెడ్డి కి శాలువాతో సన్మానించడం జరిగింది అనంతరం చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... ఆ మహా గణనాథుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై మరియు దేశ ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో.. ఉండాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో... ప్రజా తీర్పు.. జర్నలిస్ట్ వై యాదగిరి. హైదరాబాద్ ఎస్టేట్ జర్నలిస్ట్ మహేష్ గౌడ్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మంచిర్యాల పట్టణంలో పీ.డీ.ఎస్.యు రాష్ట్ర
# రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం







ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శనివారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు మంచిర్యాల పట్టణంలోని మార్క్స్ భవన్లో ప్రారంభమైనాయి పీ.డీ.ఎస్.యు సంస్థగత చిహ్నమైన బిగిపిడికి జెండాను రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి. శ్రీకాంత్ ఎగుర వేసిన అనంతరం అమరవీల సంతాప తీర్మానాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు ప్రవేశపెట్టారు. అనంతరం తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పిట్ల సరిత ప్రారంభ ఉపన్యాసం చేయగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణ నూతన జాతీయ విద్యా విధానం క్లాస్ బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు విద్యను వ్యాపార సరుకుగా మార్చారని , భారతదేశంలోని కుటుంబాలు వారి సంపాదనలో 80 శాతాన్ని విద్య పైన ఖర్చు పెడుతున్నారని తెలిపారు. ఐదేళ్ల కాలంలో విద్యలో హిందూ మత జోక్యం పెరిగిందని, సామాజిక లౌకిక విలువలు లోపించాయని అన్నారు. విద్యా సామాజిక మార్పుకు ఇరుసుగా పనిచేస్తుందని అలాంటి విద్య యొక్క లక్ష్యాన్ని పాలకులు మారుస్తున్నారని దుయ్యబట్టారు. 72 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో 74% మాత్రమే అక్షరాస్యత ఉన్నదని, పురాతన భారతీయ పురాణాల పైన ఆధారపడి నూతన జాతీయ విద్యా విధానాన్ని రాసినట్లు చెప్పుకుంటున్న భాజాప ప్రభుత్వం దేశంలో వర్ణ వ్యవస్థ ఆధారిత విద్యను అమలుపరుద్దామని ఉవ్విళ్లురుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం దేశంలో 10 లక్షల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, దేశ జీడీపీలో 2.5% మాత్రమే విద్యకు నిధులు కేటాయించారని ఈ చర్య ఆమోదయోగ్యమైనది కాదన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో విద్యకు రాష్ట్ర బడ్జెట్లో 15% నిధులు కేటాయిస్తామని ప్రకటించి వారే ఉల్లంఘించారని మండిపడ్డారు. మరోవైపు ప్రభుత్వ విద్యారంగాన్ని బాగుపరుస్తామని చెప్పి శ్రీచైతన్య, నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేని ప్రభుత్వ పాఠశాలలు 5వేలకు పైగా ఉన్నట్లు , విద్యుత్తు సదుపాయం లేని పాఠశాలలు 5400, ప్రహరీ గోడ లేని పాఠశాలలు 13000, అలాగే 4వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నట్లు తెలిపారు. విశ్వవిద్యాలయాలకు సరైన బడ్జెట్ కేటాయింపులు లేక విద్యార్థులు అసౌకర్యాల మధ్య విద్యనభ్యసించ లేకపోతున్నట్లు ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని మరియు యుజిసి నూతన ముసాయిదాను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్, వీడియోస్ ఈ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి లాల్ కుమార్, పి డి ఎస్ యు జాతీయ నాయకులు మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు,రాజేశ్వర్, కిరణ్ , రాష్ట్ర సహాయ కార్యదర్శిలు గౌతమ్ కుమార్, మస్తాన్, నవీన్, అజయ్ ,తిరుపతి, శ్రీను, రానా ప్రతాప్ మంచిర్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రెడ్డి చరణ్, డి.శ్రీనివాస్, దీపాలక్ష్మి ఝాన్సీ వివిధ జిల్లాల నుండి వచ్చిన విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షున్ని కలిసిన జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 30:భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ని బీజేపీ మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల హైదరాబాద్ లో కలవడం జరిగింది. అనంతరం అశోక్ సాదుల మాట్లాడుతూ నన్ను భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు కి, జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అనంతరం రామచందర్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేయాలని,అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గెలిచి భారతీయ జనతాపార్టీ జెండాను ఎగరవేయాలని తెలియజేశారు.

## వడ్డేపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవోనరసింహులు ఆధ్వర్యంలో

-అఖిలపక్ష సమావేశం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 ( ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం%శ% వడ్డేపల్లి మండల కేంద్రంలోని అఖిలపక్ష సమావేశంలో ప్రధానంగా ఓటర్ జాబితాలో



ఉన్నటువంటి ఓటు లోపల గురించి మరియు స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామ పంచాయతీ ఓటర్ జాబితా సవరణ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మండల బిజెపిఅధ్యక్షులుకోయనాగరాజుమాట్లాడుతూ..తాజాగా వచ్చినటువంటి ఓటర్ జాబితాలో మరణించిన వారి పేర్లు కూడా ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని అలాగే ఒకే కుటుం బ సభ్యుల యొక్క పేర్లు వేరువేరు వార్డులో ఉన్నాయని ఉదాహరణకు భార్య ఒక వార్డులో ఉంటే భర్త మరో వాడిలో ఉన్నారని వారిని సరిచేసి కుటుంబంలో ఉన్నటు వంటి ఒకే పేర్లను ఒకే వార్డులో ఉంచాలని ఎంపీడీవో గారికి విన్నవించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో వడ్డేపల్లి మండలం మున్సిపాలిటీ అధ్యక్షులు రామ కృష్ణ వివిధ పార్టీల మండల అధ్యక్షులు ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గానికి స్పెషల్ ప్యాకేజీ నిధులు ఇవ్వాలని
# సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే మదన్ మోహన్:



కామారెడ్డి./ఎల్లారెడ్డి ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ అసెంబ్లీ సమావేశాల ప్రారంభ సందర్భంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.ఈ సమావేశంలో ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని భారీ వర్షాలు, వరదలు తాకిన విధానం, వాటి కారణంగా వచ్చిన నష్టం గురించి %డ% ప్రస్తుత పరిస్థులు గురుంచి సీఎం గారికి వివరించారు. ముఖ్యంగా:వరదల వల్ల రైతులకు వచ్చిన పంట నష్టం వివరించి, నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.రోడ్లు, బ్రిడ్జిలు, చెరువులు ధ్వంసమైన ప్రాంతాలకు పునర్నిర్మాణ పనుల కోసం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.103 సంవత్సరాల చరిత్ర కలిగిన పోచారం ప్రాజెక్ట్ మరమ్మతుల కోసం తగిన నిధుల్ని మంజూరు చేయాలని అభ్యర్థించారునియోజకవర్గంలో భారీ వర్షాలు మరియు వరదల కారణంగా ధ్వంసమైన గృహాలకు 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా నూతన గృహాలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరడం జరిగిందిఈ సందర్భంగా సీఎం శ్రీ రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.ఎల్లారెడ్డి నియోజకవర్గం వరదల వల్ల ఎదురైన పరిస్థితులపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్పందిస్తుందని, అవసరమైన నిధులను త్వరితగతిన విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. వర్షాలు మరియు వరదల పరిస్థితుల్లో ఎల్లారెడ్డి ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, అధికారులు మరియు సహాయ బృందాలతో సమన్వయం కొనసాగించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. వరదల్లో ఇరుక్కున్న ప్రజలను సురక్షితంగా బయటకు రప్పించడంలో ఆయన పాత్ర కీలకమైందని సీఎం పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో ప్రజలతోపాటు నిలిచిన ప్రభుత్వ అధికారులను మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులను సీఎం అభినందించారు.

## నష్టం వాటిల్లిన ప్రాంతాలలో బైక్ పై

రెండు కిలోమీటర్లు ప్రయాణించి పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (హవేలి ఘనపూర్ ఆగస్టు 30) బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రస్తుతం తాత్కాలిక మరమ్మతులపై దృష్టి సారించామని కలెక్టర్ వివరించారు,హవేలీ ఘనపూర్ మండలం లోని బూరుగుపల్లి వాడి బ్రిడ్జ్ కప్రాయపల్లి ధూప్ సింగ్ తండా భారీ వర్షాలు వరదల వలన దెబ్బతిన్న రోడ్లు, పంట పొలాలు, వంతెనలను కలెక్టర్ గ్రామస్తులు రైతులతో



కలిసి పరిశీలిస్తూ తాత్కాలిక మరమ్మతులు చేస్తూ రవాణాను పునరుద్ధరించాలని ,వరద పంట నష్టాలపై అధికారులు అంచనాలు వేస్తున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి



కుత్బుల్లాపూర్ ఆగస్టు 30 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 - జగదిరిగుట్ట డివిజన్ పాపిరెడ్డి నగర్ కు చెందిన వనస్థ గంగా లక్ష్మి భర్త వెంకట రామన్ (45), అంజయ్య నగర్ కు చెందిన క్రిష్ణ బిట్టు తండ్రి బాలరాజు (17),127 రంగారెడ్డి నగర్ డివిజన్ గిరినగర్ కు చెందిన అఫ్రీన్ బేగం భర్త మీర్జా కుదుస్ బెగ్ (43), ఇందిరా గాంధీ నగర్ కు చెందిన భాగ్యలక్ష్మి భర్త గోపాల్ (41) లకు ఆరోగ్య పరిస్థితిబాగాలేదని స్థానిక నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు ధనలక్ష్మి (2.00 లక్షలు), కృష్ణ బిట్టు (1.00 లక్షలు), భాగ్య లక్ష్మీ (2.00 లక్షలు), అఫ్రీన్ బేగం (2.00 లక్షలు) లకు మంజూరు చేయించి శనివారం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల చేతులమీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అర్హులైన ప్రతి ఒక్కరూ ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్ర శంకరయ్య, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు సుధాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ, మెట్ల శీను, జల్దా లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్, శ్రీనివాస్, విఠ్ఠనాల భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలగాలి అభివృద్ధి జరగాలి: కేఎల్ఆర్



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, రైతులు పడుతున్న ఇబ్బందులు తొలగాలని మహా గణపతిని వేడుకున్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.ఇవాళ మండలంలో పలు వినాయక మండపాలను దర్శించుకున్నారు.వరుణదేవుడు కరుణించాలని... రైతన్నలు, తెలుగు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.పూజక్రతువులో వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి... మండప నిర్వాహకులు కేఎల్ఆర్ ను ఘనంగా సన్మానించారు.ఈ యొక్క కార్యక్రమంలో,మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు%డ% టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి %డ% మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ, మోహన్ రెడ్డి మరియు మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకిశ్వర్ ముదిరాజ్,ఆవుల యాదయ్య,మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లూరి రాజు,అల్లె కుమార్ మహేశ్వరం శివగంగ టెంపుల్ చైర్మన్ జిల్లా నాయకులు, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ ,మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు , మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యుఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణ స్టేమ్ సూపర్ స్టార్ చాలెంజ్‌లో
# మెరిసిన ఓదెల విద్యార్థులు...







ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంరాష్ట్రీయ ఆవిష్కార అభయాన్ (ఆర్ఏఏ) కార్యక్రమంలో భాగంగా స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండల స్థాయి గణిత మరియు సైన్స్ టాలెంట్ టెస్ట్ శనివారం ఓదెల %వీ=జ% ఎం.ఆర్.సి లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.రమేష్ పాల్గొని ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. మండలంలోని మోడల్ స్కూల్, కేజీబీవీ మరియు ఉన్నత పాఠశాలల నుండి ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు.పోటీ పరీక్షలో ప్రాథమికోన్నత మరియు సెకండరీ స్థాయిల వారీగా ఐదుగురు విద్యార్థులు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపిక చేయబడ్డారు. ప్రాథమికోన్నత స్థాయిలో పొత్కపల్లి పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ కు చెందిన ఎం.శ్రీకర్, టి.సాక్షి, కనగర్తి జడ్పిహెచ్ఎస్ కు చెందిన వి.దుర్గాప్రసాద్, ఓదెల జడ్పిహెచ్ఎస్ కు చెందిన బి.విశాల్, ఓదెల టీఎస్ఎంఎస్ కు చెందిన సిహెచ్.శామ్యూల్ ఎంపికయ్యారు. సెకండరీ స్థాయిలో పొత్కపల్లి పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ కు చెందిన ఎస్.శ్రీ చరణ్, కే.వైష్ణవి, కనగర్తి జడ్పిహెచ్ఎస్ కు చెందిన ఆర్.కళ్యాణి, ఓదెల జడ్పిహెచ్ఎస్ కు చెందిన బి.అరవింద్, ఓదెల టీఎస్ఎంఎస్ కు చెందిన బి.అవినాష్ ఎంపికయ్యారు.జిల్లాస్థాయిలో పోటీకి అర్హత సాధించిన ఈ విద్యార్థులను మండల విద్యాధికారి ఎం.రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గణిత, సైన్స్ ఉపాధ్యాయులు వి.రామకృష్ణ, డి.అశోక్, సుమన్, రామచంద్రం, రాము, శ్రీనివాస్, సురేష్ పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.ఈ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, శాస్త్రీయ దృక్పథం, గణనాత్మక నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.




# విద్యుత్ ప్రమాదాల పట్ల పొలం బాట

ప్రజాగొంతుక /ఇనుగుర్తి/ ఆగస్టు 30గౌరవ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ %వీ%.ఐలయ్య గారు ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్ లకు మరియు మోటార్ లకు ఎర్తింగ్ చేసుకోవాలని అలాగే ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. దుస్తువులు ఆరవేయడానికి ఐరన్ వైర్ వాడకూడదని చెప్పారు. అయ్యగారిపల్లి గ్రామంలోనీ రైతులకి ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా ఏఈ కి సూచనలు అందించారు. ఈ వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం లేదా లైన్ తెగి కింద పడిపోయినప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్ లేదా %ూజు% కి సమాచారం అందించాలని కోరారు.విద్యుత్ ప్రమాదాల సమయం లో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించుకోవాలని తెలిపారు. ఇనుగుర్తి సెక్షన్ లో పనిచేస్తున్న సిబ్బంది విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీను లైన్ ఇన్స్పెక్టర్, %ూవీ% యశ్వంత్ మరియు ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు...




## మహిళ ప్రాణాలు కాపాడిన ధర్మపురి బ్లూకోల్ట్
# కానిస్టేబుల్ రణధీర్ గౌడ్

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 30 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ ధర్మపురి మండలం రాయపట్నం బిడ్జి దగ్గర చొప్పదండి మండలం అర్నకొండ గ్రామానికి చెందినముప్పిడి అనిత వయసు 50 సంవత్సరాలు అను ఈమె ఈ రోజు తేది ఆగస్టు 30,2025 నాడు ఉదయం 10 గంటలకు కుటుంబం కలహాల నేపథ్యంలో రాయపట్నం గోదావరి బ్రిడ్జి వద్ద గోదావరి లో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి వచ్చింది. అక్కడే విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ రణధీర్ గమనించి కాపాడారు. అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ ఆమె ఆత్మహత్య ప్రయత్నానికి గల కారణాలను తెలుసుకొని ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చి బంధువులకు అప్పగించడం జరిగింది




## అత్యవసర పరిస్థితుల్లో
# రక్తదానం చేసిన యువకులు

ప్రజా గొంతుక /మల్యాల ఆగస్టుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్యాల కేంద్రానికి చెందిన మహిళాకి అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం కావడంతో మల్యాల రక్తదాతల గ్రూప్ ద్వారా సమాచారం అందుకున్న మల్యాల మండల రక్తదాతలు తడుక నవీన్ మరియు సిరికొండ రాజ్ కుమార్ అనే ఇద్దరు యువకులు వెంటనే స్పందించి జగిత్యాల వెళ్లి రక్తం అందించినారు. ఈ సందర్భంగా వీరికి మల్యాల బ్లడ్ డోనార్స్ నుండి ప్రత్యేకమైన ధన్యవాదాలు. వీరిని పలువురు అభినందించారు



## ఆటో యూనియన్
# కొత్త కమిటీ ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామంలో ఆటో యూనియన్ ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ ఎన్నికల్లో తాళ్లపల్లి విజయ్ అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డారు ఉపాధ్యక్షుడిగా సులుగురి రాజు (అచ్చు) క్యాషియర్‌గా కాసగోని యాకయ్య కార్యదర్శిగా సులుగూరి రమేష్ బాధ్యతలు స్వీకరించారు ఆటో యూనియన్ సీనియర్ నాయకులు కోతి సుధాకర్ గోల్లపల్లి రమేష్ బోనగాని నరసింహస్వామి సమక్షంలో ఆటో డ్రైవర్ల సర్వసమ్మతితో ఈ ఎన్నికలు పూర్తయ్యాయికొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాము అందరూ ఐక్యంగా ముందుకు సాగి యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తాము అని తెలిపారు...

## సమస్యల పరిష్కారంలో
# ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలి




వలిగొండ30 ప్రజా గొంతుక ప్రతినిధి ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిరిపంగి స్వామి అధ్యక్షతన శనివారం వలిగొండ తహసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు మద్దెల రాజయ్య లు మాట్లాడుతూ. మండల వ్యాప్తంగా నెలకొన్న స్థానిక ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడాలని వెంటనే సమస్యల పరిష్కారం కోసం అన్ని రాజకీయ పార్టీతో స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని అన్నారు గ్రామపంచాయతీలకు స్పెషల్ అధికారులను నియమించినప్పటికీ ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంతో వారు సమస్యని పరిష్కారం చేయలేకపోతున్నారని అన్నారు మండల పరిధిలోని భీమలింగం తత్వపై బిరిజిన నిర్మిస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి సమక్షంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించి నేటికీ బ్రిడ్జి మంజూరు చేయకపోవడం వల్ల పరిసర గ్రామాల ప్రజలు అకాల వర్షాలు వచ్చినప్పుడు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి అనుసంధానంగా ఉన్న అనేక లింకు రోడ్లు వెంటనే పనులను చేపట్టాలన్నారు సాయి నగర్ కాలనీ మీదుగా వెళ్లే భీమ లింగం కాల్వపై నూతన బ్రిడ్జిలను ఇరువైపుల గోడల నిర్మించాలని వారన్నారు వలిగొండ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చి 24 గంటలు వైద్య సేవలు అందించాలని వారి డిమాండ్ చేశారు ప్రజా సమస్యలపై మొత్తం 25 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ దశరథకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఈర్లపల్లి ముత్యాలు తుర్కపల్లి సురేందర్ కూర శ్రీనివాస్ కందడి సత్తిరెడ్డి.గాజుల ఆంజనేయులు కలుకూరి రామచందర్ కావిడి సురేష్ రాదారపు మల్లేశం. శీలం ఇందిరా దొడ్డి బిక్షపతి సంఘపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# మహా అన్నదాన కార్యక్రమం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పాత చర్లలో శనివారం శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర స్వామి మండపంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ఠించిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వరసిద్ధి వినాయక మహోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి దాతలు ఈ గ్రామస్తులు పెద్దలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కమిటీ ముదిగొండ సతీష్.పసుపులేటి గిరి.గౌలికర్ సందీప్. పసుపులేటి భరత్.సన్నీ.బన్నీ కమిటీ వారికి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గ్రామస్తులు.భక్తులు అభినందనలు తెలియజేశారు.



## ఏరియా వర్క్‌షాప్‌లో
# సేఫ్టీ కమిటీ సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 30 / :కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో డి.జి.ఎం టి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో సేఫ్టీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాలోని త్రీ ఇంక్లైన్ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్, త్రీ ఇంక్లైన్ ఫిల్టర్ బెడ్ ప్రాంతాలను కమిటీ సభ్యులు సందర్శించి, భద్రతా ప్రమాణాలను సమీక్షించారు.పర్యవేక్షణలో భాగంగా, త్రీ ఇంక్లైన్‌లో ఉన్న పాత సబ్ స్టేషన్ గది శిథిలావస్థకు చేరడంతో, దాని స్థానంలో కొత్త సబ్ స్టేషన్ గదిని నిర్మించారు. ఇప్పుడు పాత గదిని తొలగించి, సబ్ స్టేషన్ చుట్టూ రక్షణ కంచెను ఏర్పాటు చేయాలని సభ్యులు సూచించారు.సమావేశంలో కార్మికుల భద్రత, సౌకర్యాలకు సంబంధించిన అనేక అంశాలపై చర్చించారు. ఏరియా వర్క్‌షాప్‌లో కొత్తగా ఫస్ట్ ఎయిడ్ రూమ్‌ను నిర్మించాలని కోరారు. ఎండ, వర్షాల నుంచి కార్మికులను రక్షించడానికి మస్టర్ పాయింట్ వద్ద షెడ్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదనంగా, వర్క్‌షాప్‌లోని ఆర్.ఓ. ప్లాంట్ సరిగా పనిచేయడం లేదని, దానికి వెంటనే మరమ్మతులు చేయించాలని కోరారు. వర్క్‌షాప్‌లో నిర్మించిన వేదికకు పైకప్పు, ఫ్లోరింగ్ వేయించడం, క్యాంటీన్ సౌకర్యం కల్పించడం, ఫోర్క్ లిఫ్టర్, అలాగే కార్మికులందరికీ భద్రతా పరికరాలను అందజేయాలని కమిటీ సభ్యులు అధికారులను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ ఇంజనీర్లు బి.శంకర్, టి.అనిల్, ఎ.ఉపేందర్ బాబు, ఐఎన్‌టియుసి, ఏఐటియుసి ప్రతినిధులు, ఇతర సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## పుట్టిన గడ్డపై మమకారంతో
# సేవా కార్యక్రమాలు

### డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి

వలిగొండ30 ప్రజా గొంతుక ప్రతినిధి పుట్టిన గడ్డపై మమకారంతో కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన వ్యక్తిగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల ఆధార అభిమానం పొందుతున్న వాకిటి అనంతరెడ్డి ఇప్పటికీ అరూరుగ్రామంలో అనేక సమస్యలు తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుండడం చూసి చలించిపోయి లక్షలాది రూపాయలు గ్రామానికి వెచ్చించడం జరిగింది. పేద ప్రజలు ఆర్థికంగా లేనివారు ఇబ్బందులు పడుతుండడం చూసి అనేక రకంగా ఆర్థిక సాయం చేయడం పేద ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోవడం గ్రామంలో వీధిలైట్లు లేక చిమ్మ చీకట్లో ప్రజలు ఉండడం గమనించి పంచాయతీ కార్యదర్శి రమేష్ సూచన మేరకు 40 సీట్ లైట్లు రిపేరింగ్ కోసం శనివారం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కసిర బోయిన లింగయ్య జక్కిడీ సాయిరెడ్డి పోలేపాక. నరసింహ గుండె గాని లక్ష్మణ్ వేముల ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అన్నం పరబ్రహ్మ స్వరూపం

## - చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శనివారం రోజున గౌడ సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని అన్నారు.ఈ అన్నదాన కార్యక్రమమును అన్నదాతలైన బత్తుల లక్ష్మయ్య - వరలక్ష్మీ దంపతులు,బత్తుల విప్లవ్ గౌడ్ - వాణి దంపతులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ పురాణాల ప్రకారం, దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు.ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు. ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని ఈ సందర్భంగా తెలియజేశారు.గణపతి నవరాత్రుల సందర్భంగా అన్నదానం చేయడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై యాదగిరి, గౌడ సంఘం నాయకులు అంజయ్య గౌడ్,బత్తుల శ్రీశైలం గౌడ్,సుర్వి నరసింహ గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్,బొంగు జంగయ్య గౌడ్, ఉష్కాగుల రమేష్ గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, వర్కాల రవి గౌడ్,సంధదగళ్ల సతీష్ గౌడ్,ఉడుగు రమేష్ గౌడ్,ఉడుగు నరసింహ గౌడ్,చెరుకు లింగస్వామి గౌడ్, తొర్పునూరు రవి గౌడ్, తొర్పునూరి లింగస్వామి గౌడ్, మామిడి శివ, చెవగోని మహేష్ గౌడ్, కల్లెం నాగరాజు గౌడ్ అధిక సంఖ్యలో గౌడ కుల బాంధవులు, భక్తులు పాల్గొన్నారు..



# భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద శుక్రవారం కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాలక్ష్మి దేవి కుంకుమలో వెలసి ఉంటున్నందున మహిళలకు కుంకుమ పూజతో సౌభాగ్యం సిద్ధిస్తుందని అన్నారు. వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో యామా సంతోష్, కలకోట లక్ష్మయ్య, పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, జూలకంటి నాగరాజు, గుండా ఉపేందర్, బుద్ధ భానుతేజ, మిర్యాల శ్యాంప్రసాద్, సతీష్,అనిత, లక్ష్మి, వసంత, జ్యోతి, సంధ్య, పద్మ, శ్రీదేవి,మమత తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడు పూజల్లో పాల్గొన్న...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 ( ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోని పల్లి గ్రామంలో గణనాథుడు పూజల్లో సంప్రదాయకంగా రామకృష్ణ, చిన్న రామకృష్ణ, గంగోత్రి రవికుమార్, శ్రీకృష్ణ భగవాన్ అర్చకులు పాండురంగ స్వామి అలాగే స్వామివారికి పళ్ళు పూలుగుం డ్రాళ్ళ పాశం కొబ్బరి టెంకాయలు ఇచ్చి మొకు చెల్లించుకున్నారు.

# తాడ్వాయి మండల కేంద్రం లో పర్యటించిన. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.





ప్రజాగొంతుక. న్యూస్ కామారెడ్డి. ప్రతినిధి కరుణాకర్. అధిక వర్షాలతో దెబ్బతిన్న ఇండ్ల గుర్తింపు ఈరోజు సాయంత్రంలోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి మండల కేంద్రంలో అధిక వర్షాలతో దెబ్బతిన్న ఇంటిని పరిశీలించి తక్షిణ సాయంగా ఇంటి యజమానులకు నష్టపరిహారంగా 5000 రూపాయలను అందించాలని తాసిల్దార్ ను ఆదేశించారు. అలాగే గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరుసగా కురిసిన అధిక వర్షాలతో దెబ్బతిన్న మరియు కూలిపోయిన ఇళ్లకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందని అన్నారు. మండలంలో అన్ని గ్రామాలను పరిశీలించి దెబ్బ తిన్న ఇండ్ల వివరాలను ఈరోజు సాయంత్రం లోగా అందించాలని తాసిల్దార్ ను ఆదేశించారు. వర్షాలు కురిసిన అనంతరం వ్యాధులు ప్రబలకుండా పరిశుద్ధ కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీరు నిలువ ఉన్నచోట ఆయిల్ బాల్స్ ను వేయాలని, మిషన్ భగీరథ త్రాగునీరు సరఫరా లో ఇబ్బంది కలగకుండా చూడాలని, మండలంలో దెబ్బతిన్న పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి రహదారుల వివరాలను సేకరించి మరమ్మత్తు పనులు చేయాలని, విద్యుత్ సరఫరా లో సమస్య రాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మిషన్ భగీరథ అధికారులు ఉన్నట్టా లేనట్టా?



వలిగొండ 30 ప్రజా గొంతుకవలిగొండ మండల పరిధిలోని నాగారం వద్ద మిషన్ భగీరథ గేట్ వాల్ నుంచి నీరు లీకై ద్విచక్ర వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి ముఖాలపై నీరు పడుతుండడంతో వాహనాలు నడపడం కష్టంగా మారి ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు దీని వలన రహదారిపై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుండడం జరుగుతుంది వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుచున్నారు.

# ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు 30) సూర్యాపేట: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొన్న ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గోనె విజయ, ఖమ్మంపాటి లక్ష్మమ్మలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో సుమారు 1200 మంది అమరులైనారని వారిని స్ఫూర్తిగా తీసుకొని మహిళలు కూడా కేసులకు భయపడకుండా ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యమ సాధనలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారుల కు ఎన్నికల ముందు ఇచ్చిన 25 వేల రూపాయల పెన్షన్,250 గజాల ఇంటి స్థలం, నాలుగు గదుల ఇంటి నిర్మాణం, సాధారణ ప్రమాద భీమా, కార్పొరేట్ తరహాలో ఉచిత వైద్యం వంటి హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. అదేవిధంగా అస్సాం, ఒరిస్సా, రాష్ట్రాల తరహాలో 100 ఎకరాల్లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తక్షణమే హామీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జెఏసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పుట్టా సోవమ్మ, కార్యదర్శి నోముల ఉమా,పట్టణ అధ్యక్షురాలు బంటు ఎల్లమ్మ, కార్యదర్శి కొమ్మాండ్లపల్లి సుజాత,పట్టణ కమిటీ సభ్యులు మాచర్ల రామలక్ష్మి,సాయని సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి హెూమం అన్నదానం



గండీడ్ ఆగస్టు 30 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలోని లింగాయపల్లి గ్రామంలో శనివారం గణపతి హెూమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ హెూమాన్ని గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో బజరంగ్ దళ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు.ఈ సందర్భంగా దోమ పద్మమ్మ%-%చెన్నయ్య, పిట్ల భారతమ్మలక్ష్మయ్య, దోమ వర్షితవెంకటయ్య, శిరీషపాండు దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. హెూమం అనంతరం బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో జరిగిన హెూమం, అన్నదానం కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




## ఎమ్మెస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి పరీక్షలు.

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్, నాచారంఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ నందు ఎమ్మెస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో దుర్గా నగర్ లో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని లైన్స్ క్లబ్ నేత్ర అధికారి దేవదాస్ ఆధ్వర్యంలో పలు కాలనీలోని వాసులకు40 మంది కంటి పరీక్షలు నిర్వహించగా అందులో ఐదుగురు కి కంటి ఆపరేషన్ చేసుకోవాలని నిర్ధారించడం జరిగినది. అనంతరం ఆఐదుగురు ని ఎమ్మెస్ రెడ్డి ఐ హాస్పిటల్ నందు కంటి పరీక్ష చేసుకోవడానికి పంపించడం జరిగినది, అనంతరం నేత్రాధికారి దేవదాస్ మాట్లాడుతూ ఈ ఉచిత కంటి శిబిరాన్ని ఆదివారం కూడా నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోనీ మీ కంటి సమస్యల నుండి విముక్తి కాగలరని అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం31 ఆగస్టు 2025



## ఘనంగా సన్మాన కార్యక్రమం

మహమ్మదాబాద్ ఆగస్టు 30ప్రజా గొంతుక న్యూస్మహబూబ్‌నగర్ జిల్లా మహ్మదాబాద్ మండలం, ధర్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ ఎస్ జి టి గా విధులు నిర్వహిస్తున్న గొటిక కొండారెడ్డి. పదోన్నతి పొంది, జడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ దేవరకద్రలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా స్కూల్ అసిస్టెంట్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ రోజు మహ్మదాబాద్ మండలం నుండి రిలీవ్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గొటిక కొండారెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. మండల విద్యాధికారి రాజు నాయక్, మహ్మదాబాద్ జి హెచ్ ఎం శ్రీ ఎండి సమి, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా నాయక్, శేష్యాభ్రీ పాఠశాల కమిటీ సభ్యులు అనంతయ్య, బాల్ రాజు, మాజీ కో–ఆప్షన్ సభ్యులు రహీం, బీసీ సంఘం మండల అధ్యక్షులు, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు వేణుగౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామంలో హనుమాన్ గుడి వద్ద వినాయక చవితి సందర్భంగా భక్తి శ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తాజా మాజీ సర్పంచ్ పిట్టల సరితా,రవికుమార్ దంపతుల అల్లుడు, కూతురు మనుమలు పల్లె మహేందర్,సౌజన్య దంపతులు, మనుమలు శివాంచి%–%రుద్రాంచి ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పిట్టల రవికుమార్ మాట్లాడుతూ "భక్తులందరూ ఒకచోట చేరి వినాయకుని ఆశీర్వాదాలతో అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావడం ఎంతో ఆనందంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలో ఐక్యత, సత్సంగతిని పెంపొందిస్తాయి" అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకుని అనుగ్రహంతో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ వేడుకలో యాదగిరి స్వామి, పుప్పాల శంకర్, పెద్దిరెడ్డి రఘుపతి రెడ్డి, అనవేన సంతోష్, మొండి నరేష్, లింగయ్య, కనకయ్య, సాగర్, రాములు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## పెద్దమ్మ తల్లి దేవాలయానికి మార్బల్ సమర్పణ

ప్రజా గొంతుక /మల్యాల ఆగస్టు మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి దేవస్థానానికి గడ్డం అఖిల్ పటేల్ 500 స్క్వేర్ ఫీట్ మార్బల్స్ ను ముదిరాజ్ సంఘానికి అందజేయడం జరిగింది. వారికి ముదిరాజ్ సంఘ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముదిజ్ సంఘ సభ్యులు తదితరులు పాలుగోన్నారు

## గణనాథుని ఆశీస్సులు ప్రతిఒక్కరిపై ఉండాలి



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్ట్ 30 (ప్రజాగొంతుక) : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోకవర్గంలోని పలు డివిజన్ లు మియాపూర్ డివిజన్, గచ్చిబౌలి డివిజన్, కొండాపూర్ డివిజన్ లలో కాలనీ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో గణనాథులను పీఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో స్థానిక కాలనీ వాసులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గణనాథుని ఆశీస్సులు ప్రతిఒక్కరిపై ఉండాలని, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాధుని వేడుకునట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



ప్రజా గొంతుక /మల్యాల ఆగస్టుకాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ లో పాల్గొన్న సభా వేదికపై నుంచి ప్రధాని మోదీ మాతృమూర్తిని దూషిస్తూ , అసభ్యకర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ సంస్కారానికి నిదర్శనమని బీజేపీ...... అన్నారు. ప్రధాని మోదీ తల్లిపై కాంగ్రెస్ వ్యాఖ్యలను నిరసిస్తూ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం చేసి...స్థానిక అంగడి బజార్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న. ... మాట్లాడుతూ ప్రధాని మోదీ తల్లి గురించి అసభ్యకర వ్యాఖ్యలు , దూషణలతో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాల స్థాయికి చేరుకుందన్నారు. ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేస్తున్న పనికిమాలిన రాజకీయాలను చూసి దేశవ్యాప్తంగా ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. మోడీ తల్లి పై రాహుల్ గాంధీ బీహార్లో నిర్వహించిన సభా వేదికగా ప్రధాని మోదీ తల్లిపై దూషణలు తలెత్తినందున ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ తల్లి పేదరికంలో నుంచి వచ్చిన విలువలు నేర్పారని, అందువల్లే మోదీ ప్రధాని స్థాయికి చేరుకున్నారన్నారు. ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతుందన్నారు. , మోడీ తల్లిని దూషిస్తూ , కాంగ్రెస్ నేతలు చేసిన అసభ్యకర భాషను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొల్లూరు గంగాధర్. కొడిదల రాజన్న. రాచర్ల రామన్న. హరీష్. సంకుర్తి తిరుపతి. జనగం రాములు. గడ్డం చిన్న మల్లేశం. కందుల వినోద్. నీలం రవి. రుత్త కిషన్. లక్ష్మారెడ్డి. మల్లేశం యాదవ్. గుగిలా గంగారం. చందు. నక్క ఆనందం. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## మహా గర్జన" "సన్నాహక సదస్సు



ప్రజా గొంతుక /మల్యాల ఆగస్టు మల్యాల మండల్ కన్వినర్ ముప్పారపు రామస్వామి కో కన్వినర్ బెజ్జంకి రవి ఆధ్వర్యంలో మండలంలోని తాటిపల్లి గ్రామం దివ్యాంగులతో సమావేశం నిర్వహించి వృద్ధుల, వికలాంగుల, వితంతువుల, చేయూత, పింఛన్ దారుల, మరియు బీడీ,చేనేత,గీత కార్మికుల, "సన్నాహక సదస్సు"ను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్య అతిధులుగా జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ హాజరై ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 5న గంగాధర లోని వాస్ గార్డెన్ గంగాధర ఎక్స్ రోడ్ ఆసరా పెన్షన్లు పెంపు కొరకు చొప్పదండి, నియోజకవర్గ స్థాయి వృద్ధుల,వికలాంగుల "మహా గర్జన" "సన్నాహక సదస్సు" కు ముఖ్య అతిథిగా "పద్మ శ్రీ" మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా వృద్ధులు వితంతుల వికలాంగు లతో సన్నాహక సమావేశం నిర్వహిస్తారని అన్నారు. హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/-, ఇతర ఆసరా పెన్షన్లు 4000/-, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/-,లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటై 20, నెలలు గడుస్తున్న వృద్ధులను, వితంతులను, వికలాంగులను, ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో మరియు సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4, శాతం ఉద్యోగాల బర్తి చేయాలి. వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10, లోపు సవరించాలి. ఎస్.ఆర్.డి జి.ఓ. ను తక్షణమే ఇవ్వాలి. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4, శాతం రిజర్వేషన్ కల్పించాలి, క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను బర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల గ్రామశాఖ అధ్యక్షులు గుండారపు లక్ష్మన్, కస్తూరి రాజేశం, కొత్తపల్లి పద్మ, కాసావేణి మల్లవ్వ, బూస జామున, కస్తూరి రమ్య, కొత్తపల్లి ధర్మయ్య, దొమ్మాటి రాజయ్య, కొండవత్తిని గంగాధర్, అట్ల కిష్టారెడ్డి, అట్ల మల్లారెడ్డి, మెట్పల్లి అంజవ్వ, గంగాధర దేవవ్వ, బొమ్మేన లక్ష్మి, మెట్పల్లి నర్సవ్వ, సుంకే బక్కవ్వ, సుంకేపాక హన్మవ్వ, ఉప్పరి చిన్న బాపు, మెట్పల్లి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు




## మండలంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:30:: మద్దూరు న్యూస్::స్టేట్ ఎలక్షన్ కమిషనర్ నోటిఫికేషన్ ప్రకారం, గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నాహాల్లో బాగంగా శనివారం నాడు, సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, ఎంపీడీవో కార్యాలయంలో, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో 28.08.2025 తేది గురువారం నాడు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా వార్డు వారిగా ప్రచురించిన విషయం, గ్రామ పంచాయతీ మరియు వార్డు వారిగా ప్రచురించిన ప్రకారం పై మరియు గ్రామాల వారిగా డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్స్ పబ్లిష్ చేసిన విషయాలు, మండల పలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియపరచడం జరిగిందని, మండలంలో మొత్తం ఓటర్లు 17,726 ఉండగా, అందులో పురుషుల సంఖ్య 8,813, మరియు మహిళల సంఖ్య 8,918, అని మొత్తం 98 వార్డులు, 98 పోలింగ్ స్టేషన్లుగా, డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం జరిగినదని, ఎంపిడిఓ రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమ సమావేశంలో మండల రాజకీయ పార్టీల ప్రతినిదులు, ఎం.పి.ఓ వెంకటేష్, సూపరింటెంట్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో గణనాథులు దర్శించుకున్న రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్ట్ 30 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజవర్గంలో మియాపూర్ లక్ష్మీ నగర్, మాతృశ్రీ నగర్, ఓల్డ్ హాఫీజ్ పెట్, కొండాపూర్ ప్రశాంతి నగర్ కాలనీలలో స్థానిక నాయకుల ఆహ్వానం మేరకు గణపతి మండపాలను సందర్శించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, ఉండాలని గణనాధుని చల్లని దీవెనలు తమపై ఉండాలని కోరారు.

## గణనాథులకు కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ ప్రత్యేక పూజలు



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్ట్ 30 (ప్రజాగొంతుక) శేరిలింగంపల్లి డివిజన్ లింగంపల్లి ఎస్ జి. టవర్స్, బృందావనం కాలనీ, ఆదర్శ్ నగర్ కమిటీ హాల్, రాజీవ్ గృహకల్ప, రైల్ విహార్ తదితర కాలనీలలో వినాయక మండపాలలో ప్రతిష్ఠించిన గణనాథులను శనివారం శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొని భక్తి శ్రద్ధలతో గణనాదులని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో సిరిసంపదలను కలిగి ఉండాలని ఆకాంక్షిస్తూ ఎల్లవేళలా ఆ గణనాధుని ఆశీస్సులు కలిగి ఉండేలా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు లక్ష్మి నారాయణ గౌడ్, %బూాఎణజ% ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ఎస్ జి. టవర్స్ కమిటీ బొబ్బిలి రాజు యాదవ్, సుజిత్, సుభాష్ రాథోడ్, నిరంజన్, రవి, వెంకటేష్ ముదిరాజ్, చందు, సుజిత్, రఘు చారీ, వినయ్ గౌడ్, అవినాష్, సాయి, రేవంత్, మహిళలు స్వరూప, సత్యవతి, లక్ష్మి, ఆయా కాలనీల వినాయక మండప కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ ఒడికి... చిన్నారుల గణనాథుడు

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండల కేంద్రంలోని కోలాన్ గూడా గ్రామంలో.... పోతురాజు అనీష్ అయాన్ష్ ఆధ్వర్యంలో.. గంగమ్మ ఒడికి గణనాథుని.. చిన్నారులతో.. అంగరంగ వైభవంగా గణనాథుని తన తల్లి అయినటువంటి.. గంగమ్మ తల్లి వడికి.. చేర్చడం కోసం పిల్లలు పెద్ద ఎత్తున తరలివచ్చి గణనాథుని నిమజ్జనానికి తీసుకెళ్లడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... చిన్నారులు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలకు. ముఖ్య సూచన కలెక్టర్



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 30 )మహారాష్ట్రలోని లాతూర్, కర్ణాటకలోని సాయిగాం నుంచి భారీ వర్షాలు వరద నీరు సుమారు లక్ష క్యూసెక్కులుసింగూరు ప్రాజెక్టుకు చేరుతున్నందున సింగూర్ నుండి లక్ష క్యూసెక్కుల నీరు మంజీరా కు విడుదల చేయాల్సిఉన్నందునమంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగాఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. పెద్ద ఎత్తున వరద నీరు చేరడం వల్ల వరద ఉధృతి ఎక్కువగా ఉంటుందని ప్రజలు ఎవరూ కూడా ఆ ప్రాంతాలకు వెళ్లకుండా అధికారుల అప్రమత్తం చేయాలని పశువుల కాపరులు, జాలర్లు చేపల వేటకు వెళ్ళనియొద్దని, అప్రమత్తతే ఆయుధంగా ప్రజలు గుర్తించి అధికారులకు సహకరించాలన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం..





ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం ఉప్పరపల్లి, గోపరపల్లి, హరిపురం మరియు కొలనూరు గ్రామాల్లో శనివారం రోజున ?2.55 కోట్ల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు, సిసి రోడ్లకు, స్కూల్ ప్రహరీ గోడలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామాలను పట్టు బొమ్మలుగా తయారు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు లాంటి హామీలను నెరవేర్చమని తెలిపారు. కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు. అధికారంలోని వచ్చిన వెంటనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు, పలు గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు 30) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాల ప్రెషర్స్ డే వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, చైర్మన్ జిన్నె రమాదేవి మాట్లాడుతూ తాము ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు 2023లో మహర్షి డిగ్రీ కళాశాల తిరిగి ప్రారంభించామన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా రాణించాలని అన్నారు.సెమిస్టర్ పరీక్షలలో 10కి 10 జీపీఏను సాధించే విద్యార్థులకు రూ.10 వేలు నగదు బహుమతిని అందజేస్తామన్నారు.తమ డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ కోర్సును ఈ ఏడాది నుండి ప్రారంభించినట్లు తెలిపారు. యూనివర్సిటీ పరిధిలో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని చెప్పారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించవద్దని అన్నారు.తాము విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి: గాలి కొండలు గౌడ్.

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడుగుర్రంపోడు మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు గాలి కొండలు(రమేష్ బాబు) గౌడ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవ కమిటీల నిర్వాహకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గుర్రంపోడు మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.కులమత బేధాలు లేకుండా సామరస్య వాతావరణంలో ఒకరికొకరు పరస్పర సహకారంతో ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు.వినాయక మండపాల వద్ద రాత్రి సమయాల్లో విద్యుత్ స్తంభాల వద్ద కరెంటు తీగల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా కాకుండా డీజే శబ్దాలను అదుపులో ఉంచుకొని ప్రశాంతమైన వాతావరణంలో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని అదేవిధంగా వినాయక నిమజ్జన సమయంలో ఎలాంటి అపస్మృతులు జరగకుండా యువకులు అప్రమత్తంగా ఉండి నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తిచేయాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల కేంద్రంలోని వివిధ వినాయక మండపాల నిర్వాహకులు,మండల కేంద్ర యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధి విధానాలపై సన్నాహక సమావేశం

కులకచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం ఇప్పయిపల్లి,రాంపూర్ గ్రామ బిజెపి ముఖ్య నాయకులతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విధి విధానాలపై దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పాయిపల్లి,రాంపూర్ గ్రామ పంచాయతీలో బీజేపీ పార్టీ జెండా ఎగరవేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, స్థానిక సంస్థల కో కన్వీనర్ గాదె మల్లేష్,మంచమోని రామకృష్ణ, కొత్త వెంకట్రాములు,మెరుగు రాజయ్య,గాదె రామయ్య,చెక్కల లక్ష్మయ్య,చెరువుముందాలి బాలకృష్ణయ్య,రాంపూర్ యాదయ్య,వడ్డే చెన్నప్ప,మలె వెంకటయ్య,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## కూలీ పోయిన ఇళ్లను పర్శిలించిన. కలెక్టర్.



ప్రజాగొంతుక న్యూస్. కామారెడ్డి ప్రతినిధి. అధిక వర్షాలతో తెగిపోయిన లింగంపేట్ మండలంలోని లింగంపేట్ కుర్దు వాగు బ్రిడ్జిని జిల్లా కలెక్టర్ ఆశీస్ సాంగ్వాన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కామారెడ్డి ఎల్లారెడ్డి రూట్ లో ప్రధాన రహదారిపై గల ఈ బ్రిడ్జి కూలిపోవడంతో ఈ దారిలో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో రవాణాను పునరుద్ధరించడానికి ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను పరిశీలించి ఈ రూట్లో ప్రయాణించే ప్రజలకు ఇబ్బంది కలగకుండా యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జి పునరుద్ధరణ పనులు చేయాలని ఆర్ అండ్ బి ఈ మోహన్ ను ఆదేశించారు. ఎల్లారెడ్డి డివిజన్లో దెబ్బతిన్న అన్ని రోడ్లు, బ్రిడ్జిల పునరుద్ధరణ పనులు వేగంగా జరిగేలా పర్యవేక్షించాలని , దెబ్బతిన్న ఇండ్లు, నష్టపోయిన పంటల వివరాలు త్వరగా సేకరించేలా పర్యవేక్షించాలని ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డిని ఆదేశించారు.

# విద్యాభివృద్ధికి టిఎల్ఎం తో సులభ బోధన

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:30:: దూల్మిట్ట న్యూస్::సిద్దిపేట జిల్లా, దూల్మిట్ట మండల కేంద్రంలో, ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో, మండల స్థాయి బోధనోపకరణాల మేళా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క మేళాను మండల విద్యాధికారి మీనాంజనేయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఏ కరుణాకర్ రెడ్డి, మద్దూరు ఎం.ఈ.ఓ వరదరాజు లు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు తయారు చేసినటువంటి టీఎల్ఎం లను ప్రదర్శించారు. రంగురంగుల అట్టముక్కలతో బోధనను సులువు చేసేందుకు, విద్యార్థులకు అభ్యాసనం పట్ల ఆసక్తిని పెంచేందుకు, వివిధ రకాల టీఎల్ఎం లను తయారు చేసి బోధిస్తున్నారు, ఈ సందర్భంగా మండల విద్యాధికారి మీనాంజనేయులు మాట్లాడుతూ, ఈ విధంగా బోధించడం విద్యార్థుల భవిష్యత్తుకు మంచిదని ఇది కేవలం ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే సాధ్యమని వారు పేర్కొన్నారు,విద్యార్థులకు సులభతరంగా భోదన చేయడానికి ఉపాధ్యా బోధనోపరణాల మేళాలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యాసనం ఆసక్తిని పెంచేందుకు టిఎల్ఎం లు ఉపయోగపడతాయన్నారు. మేళాలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు పిల్లల మనస్సులో నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిరాలు రేఖా, జాలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హేమచంద్ర, మరియు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపధ్యాయుని ఉపాధ్యాయులు, మండల కేంద్రంలోని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు






## పదోన్నతిద్వారాపోలీసులకు గుర్తింపుతో పాటు విధులపట్ల ఉత్సాహం.

ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.జోగుళాంబగద్వాలజిల్లాగద్వాలరూరల్,పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ ఏ.ఎస్సై నుండి ఎస్.ఐ గా పదోన్నతి పొందిన శ్రీ వి.వెంకటేశ్వర్ రెడ్డినీ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావువారికార్యాలయంలోఘనంగాఅభినందించి వారిర్యాంక్,పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,పదోన్నతులతోనే పోలీసులకుగుర్తింపుతోపాటు,విధులపట్లమరింతఉత్సాహం బాధ్యతవస్తుందనిజిల్లాఎస్పీఅన్నారు.పోలీసుశాఖలోపదోన్నతిద్వారాస్థాయి తోపాటుబాధ్యతపెరుగుతుందనిపెరిగినబాధ్యతనుక్రమశిక్షణాయుతంగాని ర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖపట్లమరింతనమ్మకాన్ని గౌరవాన్ని పెంచే విధంగా కృషి చేయాలని ఎస్పీఅన్నారు.

## షాద్ నగర్ నియోజకవర్గంలో వేగంగా అభివృద్ధి చర్యలు

### సీఎంను కలిసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్. ఆగస్టు 30(ప్రజా గొంతుక)షాద్ నగర్ నియోజకవర్గంతో పాటు పరిగి, తాండూరు నియోజకవర్గాల్లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.శనివారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తాండూర్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలిసి ఆయా నియోజకవర్గాల అభివృద్ధి అంశాలపై వినతిపత్రం అందజేశారు.తాండూర్, పరిగి, షాద్ నగర్ నియోజకవర్గాలకు సంబంధించిన రహదారులు, మౌలిక సదుపాయాలు మరియు పలు అభివృద్ధి పనుల గురించి చర్చించినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు."ప్రజల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం31
ఆగస్టు 2025



# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం తెలంగాణ సాహితి భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో స్థానిక శాఖా గ్రంథాలయం లో తాతోలు దుర్గాచారి అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.తొలుత స్వేతాసతీష్ చిన్నారి చిరంజీవి సందీక్ష చక్కటి సాంప్రదాయ నృత్య గీతం తో సహా ప్రారంభమైంది.సభాధ్యక్షులు మాట్లాడుతూ వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతి నే తెలుగు భాషాదినోత్సవంజరుపుకుంటున్నా మని,పరభాషా వ్యామోహంలో తెలుగు భాష నిరాదరణకు గురి ఔతోందని..భాషా పండితులు,సాహితీవేత్తలు,కవులు,గాయకులు బాధ్యతగా తెలుగు భాషను కాపాడుకోవాలని..సందేశమిచ్చారు.అతిథిగా పాల్గొన్న మాగంటి వారసులు,ఎల్.ఎఫ్.స్కూల్ కర స్పాండెంట్,సాయి సూర్య మాట్లాడుతూ తెలుగు భాష. ఔన్నత్యాన్ని,కథలు,పాటలుగా తల్లిదండ్రులు పిల్లలకు నేర్పుతూ మాతృభాష ను కాపాడాలన్నారు. విశ్రాంత తెలుగు ఉపాధ్యాయిని.. రాళ్ళబండి వాణీ దేవి తెలుగు ఘన కీర్తిని చాటారు.ప్రముఖ కవయిత్రి చిట్టే లలిత..తెలుగునేలపైపుట్టడంఅదృష్టమన్నారు.కవిగాయకులనుఘనంగాసత్కరించారు.కార్యదర్శ నాగలక్ష్మి వందనాలు తెలిపారు.



## పెన్షన్ల పంపిణీ కేంద్రమును పరిశీలించిన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్..

కామారెడ్డి. /దోమకొండ ప్రజాగొంతుక న్యూస్.ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో శనివారం రోజున పింఛన్ల పంపిణీ కేంద్రం ను పరిశీలించిన మాజీ జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్. అనంతరం మాట్లాడుతూ పోస్టుమాస్టర్ సురేష్ పంపిన పంపిణీదారులకు ఒకటే మిషన్ మంజూరు ఉండడం వల్ల ఇబ్బందులు పెన్షన్ దారులకు ఇబ్బంది ఉండడం వలన వారికి ఎటువంటి ఇబ్బంది కలగకూడదని మరో ఆరుగురు సిబ్బందితో పంపిణీ చేయించారు. ఈ ఒక్కరోజు కోసం పంపిణీ చేయించారు. దోమకొండ మండలంలో 7291 పింఛన్ దారులు ఉండగా దోమకొండ గ్రామంలో 3270 పింఛన్లు దారులు ఉంటే ఒకటే మిషన్ ఉండడం వలన ఇట్టి విషయంలో కామారెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దృష్టికి సమస్యను తీసుకు వెళ్లడం జరిగింది దానికి వారు స్పందిస్తూ మరో మిషన్ మంజూరుకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు . గడికోట ట్రస్టు ఆధ్వర్యంలో పింఛన్దారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పంపిణీ జరుగుతుంది. పోస్ట్ మాస్టర్ సురేష్ కు గడికోట ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు అబ్రబోయిన రాజేంద్రర్ ఉన్నారు.

## ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు ప్రిన్సిపాల్ కొర్ర శిరీష



ప్రజా గొంతుక ఆగస్టు 30 డివిజన్ సిరందాసు వెంకటేశ్వర్ దేవరకొండ జిల్లా నల్గొండ నేరడుగొమ్ము (మేజర్ న్యూస్):- నేరడుగొమ్ము మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను మిగిలిన సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పిస్తున్నట్లు నేరడుగొమ్ము ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కొర్ర శిరీష ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం ఆమె మాట్లాడుతూ,6 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వరకు మిగిలిన సీట్లకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు సర్టిఫికెట్లతో ఆదర్శ పాఠశాలలో తమను సంప్రదించాలని ఆమె సూచించారు.

# మండల బీజేపీ స్థానిక సంస్థల కో కన్వీనర్ గా గాదే మల్లేష్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల బిజెపి పార్టీ మండల స్థానిక సంస్థల కో కన్వీనర్ ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు గాదే మల్లేష్ ను నియమించారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు దిశా అడ్వైసర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరాం చవాన్ మల్లేష్ ను సన్మానించి నియామకా పత్రాని అందించారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ నా మీద ఉన్న నమ్మకంతో బిజెపి పార్టీ మండల స్థానిక సంస్థల కో కన్వీనర్ నియమించిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద రావు అన్నకు బిజెపి పార్టీ మండల నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేశారు.స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీకి గెలుపే లక్ష్యంగా మండల నాయకులతో కలిసి ఎల్లప్పుడు పని చేస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదే మహిపాల్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు కుండా ఆంజనేయులు,బిజెపి పార్టీ మైనారిటీ మోర్చా నాయకులు ఎండి రజక్ పాష,వెన్నచెడు వెంకటేష్ మల్లేష్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు మంజూరు చేయండి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిర ఇండ్ల నిర్మాణం మధ్యలోనే నిలిచిపోతున్నాయి పేద ప్రజలు బలహీన వర్గాలు ఇండ్లు నిర్మించుకోవాలని నిర్మాణం చేపట్టి బిస్మెన్ లేవలు స్లాబ్ లెవల్ వచ్చిన అర్హులైన వారికి బిల్లులు మంజూరు చేయక అప్పుల పాలు అవుతున్నారు వెంటనే ప్రభుత్వం బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం సిపిఎం పార్టీ చౌటుప్పల్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు శాఖ కార్యదర్శి చింతల సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# బిజెపిలోనుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల బీజేపీ పార్టీకి షాక్ ఇచ్చి సబితమ్మ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు పెద్దపులినాగారం గ్రామానికి చెందిన బీజేపీ యూత్ అధ్యక్షునితో సహా బీజేపీ నాయకులు కార్యకర్తలు పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ మాజీ సర్పంచ్ బండారు లావణ్య లింగం ఆధ్వర్యంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## బాధిత కుటుంబానికి పరామర్శించిన బదనేని రాజేందర్



గొల్లపల్లి మండలం ఆగస్టు 30 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండలం గోవిందపల్లి గ్రామానికి చెందిన కోట సత్తన్న తల్లి మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మనో ధైర్యంగా ఉండాలని, కుటుంబంకు అండగా ఉంటామని వారికి తెలియజేశారు బుగ్గారం మండల మాజీ జెడ్ పీ టీ సీ సభ్యుడు బాదినేని రాజేందర్ మరియు ప్రజా సంఘాల జె ఎస్ సి జిల్లా అధ్యక్షుడు బోనగిరి మల్లారెడ్డి కోట శేఖర్ గంగాధర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఇంటర్వ్యూ..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సెప్టెంబర్ 1న స్వామి రామానంద తీర్థ రూరల్ సంస్థలో పని చేయుటకు ఆసక్తి అర్హత గల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.స్వామి రామానంద తీర్థ సంస్థ నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు జాబ్ ఇంటర్వ్యూ %ఠ% నైపుణ్య శిక్షణ చేపట్టారని అన్నారు. నిరుద్యోగ గ్రామీణ గిరిజన యువతి యువకులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థుల వయసు 15 నుంచి 30 సంవత్సరాల లోపు ఉండాలని అన్నారు.అకౌంట్స్ అసిస్టెంట్ (టాలీ) పోస్టుకు బీకాం , కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్ పోస్టుకు ఇంటర్, ఆటోమొబైల్ టూ వీలర్ సర్వీసింగ్ కు 10వ తరగతి, సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ %ఠ% సర్వీస్ కు 10వ తరగతి/ఐటిఐ ఉత్తీర్ణత సాధించి ఉండాలని, ఈ ఉద్యోగాలు అన్నింటికీ 105 రోజుల వ్యవధిగల శిక్షణ సమయం ఉంటుందని అన్నారు.ఆసక్తిగల నిరుద్యోగ గిరిజన యువత యువకులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఆధార్ కార్డు రేషన్ కార్డు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులతో సెప్టెంబర్ 1 న యాదాద్రి జిల్లా పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ రూరల్ సంస్థ లో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# రోడ్డుకు ఇరు వైపులా ఎత్తైన మొక్కలను నాటాలి.

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలోని రోడ్లకు ఇరు వైపులా ఎత్తైన మొక్కలు నాటి గ్రీనరీ పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వన మహోత్సవం కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వన మహోత్సవ కార్యక్రమం క్రింద జిల్లాలో గ్రీనరీ పెంచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 7 రోజులలో జిల్లా వ్యాప్తంగా ఉన్న రోడ్లకు ఇరు వైపులా 40 వేల వరకు ఎత్తయిన మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు.మొక్కల సంరక్షణ కోసం సహాయ కర్ర, ట్రీ గార్డ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలకు రెగ్యులర్ గా నీటి సరఫరా జరిగేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలు ఎండి పోతే వెంటనే రిప్లేస్ చేయాలని అన్నారు. మొక్కల సంరక్షణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా అటవీ అధికారి శివయ్య, డిపిఓ వీర బుచ్చయ్య , ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా వేల్పుల రణధీర్

కో-కో ఆర్డినేటర్ గా ఎం.ఎ అబ్దుల్ నవీద్ ల నియామకంప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ల నియామకాన్ని శనివారం రోజున విడుదల చేశారు.. కోరుట్ల మండలం యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ గా ఐలాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల రణధీర్, కో కో ఆర్డినేటర్ గా కోరుట్ల పట్టణానికి చెందిన ఎం.ఎ అబ్దుల్ నవీద్ లు ఎన్నికయ్యారు.. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైనటువంటి రణధీర్,అబ్దుల్ నవీద్ లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని, యువజన కాంగ్రెస్ విభాగంలో సోషల్ మీడియాను మరింత పటిష్టంగా తయారు చేస్తూ, ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. మా నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు , మరియు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జిల్లా కోర్టు సముదాయాలను జిల్లా కేంద్రంలోనే స్థలం కేటాయించాలని డిమాండ్...




జోగులమ్మ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 30( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని హరిత హోటల్ లో అఖిలపక్షము న్యాయవాదులు ప్రజా సంఘాలు పౌర సంఘాలు కార్మిక విద్యార్థి సంఘాలు జరిపిన పౌర స్పందన సదస్సుకు అనూ హ్యంగా న్యాయవాదులు అఖిలపక్ష నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఏకగ్రీవంగా జిల్లా కోర్టు సముదాయం బిజెపి క్యాంపు లోనే ఏర్పాటు చేయాలని గతంలో రెవెన్యూ శాఖ నీటిపారుదల శాఖ నుండి 30 ఎకరాలు మాత్రమే స్వాధీనం చేసుకుందని నీటి శాఖకు ఉన్న ఇంకా 31 మిగిలే ఉందని ఇందులోనే రెవెన్యూ ఇతర శాఖలు ఇష్టం వచ్చినట్టు భవనాలు నిర్మించుకొని న్యాయ శాఖకు కేటాయించడం లేదని అనేక శాఖలో జరుగుతున్న అవినీతిని న్యాయశాఖ భయపెడుతుందన్న ఉద్దేశంతోనే న్యాయ శాఖను ఊరు అవుతల పట్టణానికి 12 కిలోమీ టర్ల దూరంలో ఉన్న అనంతపురం గుట్టల్లో నిర్మించాలని కుట్రలు పన్ను తున్నారని గతంలోనే ఈ కుట్రలను భగ్నం చేసే విధంగా నిరాహార దీక్షలు చేశామని ప్రభుత్వ హామీతో గద్వాల టౌన్ లోనే నిర్మిస్తామని ఒప్పుకున్నందుకు దీక్షల విరమిం చామని కలెక్టర్ గారు గద్వాలలోనే కేటాయిస్తామని ఆరు నెలలు న్యాయవాదులను కాళ్లు అరిగేలా తిప్పి చివరకు అనంతపురం గుట్టల్లో ఇస్తున్నట్టు లెటర్ ఇవ్వడం దారుణమని అనంతపురం గుట్టల్లో ఎటువంటి పరిస్థితుల్లో ఒప్పుకునే సమస్య లేదని గద్వాల పట్టణం లోని బిజెపి క్యాంపు లోనే న్యాయ శాఖ కూడా కేటాయించేదాకా న్యాయపోరాటం ప్రజా పోరాటం చేస్తామని ఇందుకోసం ప్రజల మద్ద తు కూడగట్టడానికి అవసరమైతే న్యాయం కోసం పల్లెబాట అనే కార్యక్రమాన్ని కూడా తీసుకుం టామని ప్రభుత్వాన్ని ఒప్పించి కుట్ర దారుల కుట్రాలను భగ్నం చేస్తామని న్యాయవాదులు ప్రజాసంఘాల నాయకులు అన్నారు. ఈ ప్రజా పోరాటానికి న్యాయపోరాటానికి గద్వాల పట్టణం గద్వాల జిల్లా ప్రజలు మద్దతు నివ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పేరు మీద జరుగుతున్న ఈ దాడిని ఖండించాలని అభివృద్ధి అనేది కేవలము వ్యాపారం కాదని అది ప్రజలకు సంబంధించిన అంశం అని కోర్టుకు వచ్చిన అమాయకుల జీవితాల మీద కష్టాల మీద వారి శ్రమ మీద వారి ఆవేదన మీద నిర్మించే అభి వృద్ధి కాదని కేవలం కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం జరుగుతున్న ఈ అభివృద్ధి అనే నాటకాన్ని ప్రజలు గమనించాలని ఇప్పటికే మెడికల్ కళాశాల ప్రజల కు అందుబాటులో లేకుండా జరిగిందని ఇది కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా చేయాలని పెద్ద ఎత్తున ధన దాహంతో కొంతమంది పెద్దల ప్రోత్బలంతో కలెక్టర్ గారు పదేపదే అదే స్థలాన్ని చూయించి సిద్ధాంతులకు ఉంటాను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని చూస్తున్నారని వందల ఎకరాలు ఉన్న గద్వాలలో జిల్లా కోర్టు సముదాయాలకు స్థలము లేదంటే ఎలా నమ్మాలి సాక్షాత్తు కలెక్టరే ప్రజలను మోసం చేస్తే ఎవరు కాపాడాలి కలెక్టర్ ఎవరి ప్రయోజనాల కోసం తన దగ్గర మిగతా బిజెపి స్థలాన్ని ఉంచుకున్నారని ప్రతి సెంటు భవిష్యత్తులో ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి రాకముందే జిల్లా కోర్టు సముదాయాన్ని గద్వాల పట్టణంలోన స్థలం కేటాయించాలని ఏకగ్రీవంగా తీర్మానించి భవిష్యత్తు పోరాటానికి సిద్ధమవుతామని అవసరమైతే ముఖ్యమంత్రి గారిని కలిసి తమ ప్రతిపాదన నెరవేరే దాకా పోరాటాన్ని విరమించేదే లేదని ఏకగ్రీవంగా తీర్మానించారు భవిష్యత్తు పోరాటాన్ని త్వరలోనే ప్రకటిస్తామని వారు అన్నారు న్యాయవాదుల సమక్షంలో జరిగిన జరిగింది. ఈ సదస్సుకు పెద్ద ఎత్తున స్పందన రావడం అందరూ ఏకగ్రీవంగా ఒకే తాటిపై కొచ్చి భవిష్యత్తు పోరాటానికి సిద్ధం కావడం అభినందనీయమని బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అఖిలపక్ష కమిటీ నాయకులు ప్రకటించారు.



# నెట్టెంపాడుప్రాజెక్టుభూసేకరణపనులనుత్వరితగతిన,పూర్తిచేయాలనిఅధికారులనుఆదేశించిన...

జిల్లాకలెక్టర్,బిఎంసంతోష్ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. శనివారంకలెక్టర్,కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లోపెండింగ్,ఆయకట్టు భూసేకరణపురోగతి పై జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్,సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జవహర్ నెట్టెంపాడులిఫ్ట్,ఇరిగేషన్ ప్రాజెక్టు (కుడికాలువ) భూసేకరణ పనులను వేగవంతంగాఎటువంటి ఆలస్యంలేకుండాసకాలంలో పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్,సూచించారు. భూసేకరణప్రక్రియలో భాగంగాఇప్పటికేరైతులకునోటీసులుఅందజేయబడినందున,భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద 99/బి,100ప్యాకేజీలకుఅనుగుణంగా మంజూరైన చెక్కులనుపూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ సంతోష్ అన్నారు. రైతులకుబకాయిలేని విధంగామొత్తంపరిహారంచెల్లింపులుపూర్తిచేయాలనిఆయనఆదేశించారు. చెక్కులుస్వీకరించేంద ంకు నిరాకరించిన రైతులనుఒప్పించి,ప్రాజెక్టు ప్రాధాన్యతను వారికి వివరించి,భూసేకరణను వేగవంతం చేయడానికి రెవెన్యూ,ఇరిగేషన్,శాఖలుకృషిచేయాలనికలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపుకలెక్టర్,లక్ష్మీనారాయణ,భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు,ఇరిగేషన్ ఎస్. ఈరహీముద్దీన్,ఇరిగేషన్ శాఖ డి ఈ, ఏ ఈ లు,గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్,ధరూర్,తహసిల్దార్,నరేందర్,తదితరులు పాల్గొన్నారు



# సెప్టెంబర్ 7 లోపు వివిధ శాఖల సంపూర్ణ సమాచారం అందించాలి.

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంసెప్టెంబర్ 7 లోపు వివిధ శాఖల సంపూర్ణ సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డి.ఎం.ఎఫ్.టి బేస్ లైన్ సర్వే పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, డి.ఎం.ఎఫ్.టి బేస్ లైన్ సర్వేలో భాగంగా విద్యాశాఖ, ప్రణాళిక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా ఆసుపత్రి, వ్యవసాయ శాఖ, హౌసింగ్, పశు సంవర్ధక శాఖ పరిధిలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ అంశాలతో కూడిన సంపూర్ణ సమాచారం వివరాలను సెప్టెంబర్ 7 లోపు అందించి బుక్ లెట్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ ఈ ఇంట్రా గంగాధర శ్రీనివాస్, డి డబ్ల్యు ఓ వేణుగోపాల్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు

# గణనాధునికి ఘనంగా పూజలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో భవాని యూత్ ఆధ్వర్యంలో భవాని మాత టెంపుల్ ఆవరణంలో ఏర్పాటుచేసిన గణనాధునికి ఘనంగా పూజలు నిర్వహించడం జరుగుతుందని భవాని యూత్ కమిటీ వారు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు జంగం పురుషోత్తం రెడ్డి వర్షిని దంపతులు పూజనిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు



# ఉద్యోగాలు ఇప్పిస్తామని జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష– దళారులను నమ్మి ఎవరు డబ్బులు చెల్లించ వద్దు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకులల్ల వీరేశం ఉద్యోగాలు ఇప్పిస్తామని జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని ఏ ప్రభుత్వ శాఖ పరిధిలో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతులలో నియామకాలు జరగడం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఒకవేళ వివిధ అవసరాల పై తాత్కాలిక ప్రాతిపదికన ఔట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ పద్ధతులలో నియామకాలు చేపడితే కలెక్టర్ ఆధ్వర్యంలో అర్హతలు పరిశీలించి, పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతులలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంతమంది దళారులు అమాయకుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమకు సమాచారం అందిందని, నియామక ప్రక్రియలో డబ్బుకు, సిఫార్సులకు ఎక్కడ ఆస్కారం ఉండదని, ప్రజలు ఎవరు అనవసరంగా దళారులను నమ్మి మోసపోవద్దని, అనవసరంగా డబ్బును కోల్పోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బిజెపి లోకి చేరిన వల్లంపట్ల గ్రామ యువకులు.



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:30:: మద్దూరు న్యూస్::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, వల్లంపట్ల గ్రామానికి చెందిన గ్రామ యువకులు, భారతీయ జనతా పార్టీపై ఉన్న అభిమానంతో, శనివారం నాడు, బిజెపి మద్దూరు మండల అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో, పార్టీలోకి చేరడం జరిగింది. బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి "డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్" వారికి కండువా కప్పి భారతీయ జనతా పార్టీలోకి స్వాగతించడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతు, స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామీణ బిజెపి జెండా ఎగరవేయాలని, బిజెపి గెలుపే లక్ష్యంగా చేపట్టి పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలోకి చేరిన వారిలో మిట్టపల్లి రాజు, తుమ్మలపల్లి శ్రీకాంత్, నారదాసు రాజు, తదితరులు చేరారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జోగన్ పల్లి లో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలోమహాఅన్న ప్రసాదవితరణ

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్), కోరుట్ల కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో శనివారం రోజున వినాయక నవరోత్సవాల భాగంగా ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుని వద్ద కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరయ్యారు. అనంతరం వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ , కోరుట్ల పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేష్, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేలు రాజ్ కుమార్, ఆదర్శ యూత్ సభ్యులు, మహిళలు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ పేరుపేరునా సైదు గంగాధర్ కృతజ్ఞతలు తెలియజేశారు..

# గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోని రొంపిమళ్ళా గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ నిడమనూరు వంశీ కర్నాటి రామారావు అద్దంకి రవి దుంప వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో గొల్లమందల శ్రీనివాసరావు కాల సాని కృష్ణ నాగన్న బోయిన నాగేశ్వరరావు మదుపల్లి కొండలరావు యూత్ సభ్యులు కారుమంచి రాఘవేంద్రరావు గొల్లమందల మోహన్ చైతన్య గొల్లమందల బాబురావు గొల్లమందల గోపి మాతంగి పుల్లారావు తేళ్లూరి ప్రవీణ్ కుమార్ ఏర్పుల ప్రదీప్ కంచర్ల నాగబాబు, కంచర్ల వంశీ కారుమంచి కృష్ణారావు తడకమళ్ళ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా మార్గ దర్శి యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు 30) సూర్యాపేట: గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా అన్నారు. జిల్లా కేంద్రంలోని నల్లాల బావి వద్ద మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో 25వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన గణేశుడు విగ్రహ వద్ద శనివారం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుల మతాలకతీతంగా గణపతి నవరాత్రి ఉత్సవాలతోపాటు నిమజ్జనంను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేక అలంకరణను ఏర్పాటు చేయటం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో మార్గదర్శి యూత్ గౌరవ అధ్యక్షుడు నేరెళ్ల మధు గౌడ్, అధ్యక్షులు సలిగంటి శ్రీనివాస్, గోపగాని గిరి,కె,సూరయ్య, నేరెళ్ల నరేష్ మిథున్, ఎతిన్, రామినేని శ్రీనివాస్, కారింగుల వేణు, రాజేష్,పోలగాని ఉపేందర్, గుణగంటి మధు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం31 ఆగస్టు 2025



# విలువిద్య క్రీడలో బంగారు పతకం సాధించడం అభినందనీయం

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంవిలువిద్య క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో బంగారు పతకం సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆర్చరీ క్రీడాకారిణి తానిపర్తి చికితను ప్రశంసించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో ఆర్చరీ క్రీడాకారిణి తానిపర్తి చికితను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత కెనడా వేదికగా జరిగిన విన్ని పెగ్ 2025 వరల్డ్ యూత్ ఛాంపియన్ షిప్ ఆర్చరీ పోటీల్లో అండర్ 21 మహిళల కాంపౌండ్ విభాగంలో 20 వయసు గల తానిపర్తి చికిత అగ్రశ్రేణి క్రీడాకారులను మట్టి కరిపించి స్వర్ణ విజేతగా నిలిచి భారతదేశ మొదటి మహిళా కాంపౌండ్ ఆర్చర్ గా సరికొత్త చరిత్ర సృష్టించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు. తానిపర్తి చికిత సాధించిన విజయం జిల్లాలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచి మరింత ఎత్తు అయిన శిఖరాలను అధిరోహించేందుకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు క్రీడాకారిణి భవిష్యత్తులో ఆర్చరీ లో ఒలంపిక్స్ లో కూడా రాణించి భారత దేశానికి, పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్,ఆర్చరీ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్ , పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముస్త్యాల రవీందర్ సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ అమెరిశెట్టి తిరుపతి , కుమార్ , సుల్తాన్పూర్ గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరం నిర్వహణ...

– జిల్లా విద్యాశాఖ అధికారి బి.మాధవి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంసెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి బి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల (సి.డబ్ల్యూ.ఎస్.ఎన్) కోసం సెప్టెంబర్ 2, 3 తేదీలలో అమర్ చంద్ కళ్యాణ మండపంలో శిబిరం నిర్వహిస్తున్నామని, దీనిని అందరూ వినియోగించుకోవాలని అవసరమైన పిల్లలు తమ తల్లిదండ్రులు నాయకులతో హాజరుకావాలని తెలిపారు. ప్రత్యేక శిబిరానికి వికలాంగత స్పష్టంగా కనిపించే రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన వికలాంగుల ధ్రువీకరణ పత్రం, ధ్రువీకరణ పత్రం లేని వారు ప్రభుత్వ వైద్యుడు ఇచ్చిన సర్టిఫికెట్ ను సంబంధిత హెడ్మాస్టర్ ధ్రువీకరించి తీసుకొని రావచ్చు, ఆదాయ ధ్రువీకరణ పత్రం లేదా రేషన్ కార్డు, ఆధార్ కార్డు తీసుకొని రావాలని అన్నారు. సెప్టెంబర్ 2న ధర్మారం ,జూలపల్లి ,ఎలిగేడు సుల్తానాబాద్, ఓదెల, శ్రీరాంపూర్ ,పెద్దపల్లి సెప్టెంబర్ 3న రామగుండం, అంతర్గాం, పాలకుర్తి ,రామగిరి కమాన్ పూర్ ,మంథని, ముత్తారం మండలాల విద్యార్థులు హాజరు కావాలని విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహారాజ్అసోసియేషన్ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు. ముఖ్యఅతిథిగా స్వామి యాదవ్

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుకనగర్ డివిజన్ పరిధిలోని మహారాజ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంగర శ్రీనివాస్ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా గణేష్ నవరోత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తూ అందరి ఆదరభిమానాలు పొందుతున్నాము. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా4వరోజు గణేష్ నవరాత్రుల పూజ కార్యక్రమం సందర్భంగా చిలుక నగర్ మాల సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు కొంగర రామ చంద్రం ఆధ్వర్యంలో గణేష్ నవరోత్సవ పూజలు నిర్వహించడం తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగినది. అనంతరం పలు వినాయక మండపాలను సందర్శించి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఇచ్చిన పలు సూచనలను మండపం నిర్వాహకులకు తెలియజేసిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ సంగి స్వామి యాదవ్ అనంతరం పోస్టర్ ఆవిష్కరించడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో , కో కన్వీనర్ తెలంగాణ సంపత్ ముదిరాజ్ , కార్తీక్ యాదవ్, కళ్యాణ్ యాదవ్ మహారాజ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కొంగర శ్రీనివాస్ సభ్యులు భగవంతు, నాని, సన్నీ ,విజయ్, ప్రణయ్ ,ప్రవీణ్, కిషన్, ఉదయ్ సాయి ,రాజు, భాను కాలనీ మహిళలు పెద్దలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు





# రాబోతున్న స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలీ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 30)శనివారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాలో ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వత తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. జిల్లాలో 2025, జూలై 1న అందుబాటులోకి వచ్చిన అసెంబ్లీ నియోజకవర్గాల వారి ఓటరు జాబితాననుసరించి గ్రామ పంచాయితీ, వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేయడం జరిగిందని, వీటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 31 వరకు సరిచేసుకోవచ్చని అన్నారు. అలాగే పోలింగ్ బూత్ ల జాబితా, పోలింగ్ కేంద్రాల విషయం ఏవేని అభ్యంతరాలు ఉన్నట్లు అయితే తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. ఈ నెల 31 న ఆయా మండలాల్లో ఎంపీడీఓలు నిర్వహించే రాజకీయ పార్టీల సమావేశంలో కూడా అభ్యంతరాలు తెలుపవచ్చని అన్నారు. దీని ఆధారంగా ఈ నెల 31న ఆయా అభ్యంతరాలను జిల్లాలోని జిల్లా పంచాయితీ అధికారులు పరిష్కరిస్తారని అన్నారు. ఈ నెల 2న గ్రామ పంచాయితీలలో వార్డుల వారిగా ఫోటోలతో కూడిన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో డీపీఓ యాదయ్య వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక (పాపన్నపేట,ఆగస్టు 30) మెదక్ జిల్లా ఏడుపాయలలో వరద నీటి ప్రవాహ ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా చూడాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పోలీసు సిబ్బంది కీ ఆదేశించారు. శనివారం వనదుర్గా ప్రాజెక్ట్,వంతెన,వనదుర్గమ్మ ఆలయ పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. వనదుర్గమ్మ దర్శనానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందన్నారు. నది ప్రాంతం వైపు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ,పోలీస్,దేవాదాయ శాఖ సిబ్బంది కీ సూచించారు. సింగూరు ప్రాజెక్టు నుండి భారీగా నీరు దిగువకు వదులుతున్న సమయంలో మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తహసీల్దార్ సతీష్ కుమార్,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# వినాయక నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం

ప్రజాగొంతుక /కేసముద్రం /ఆగస్టు /30 శ్రీసాక్షి గణపతి యూత్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లికేసముద్రం %వీ=వా% వివేక్ %వా×% మురళీధర్ రాజ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తరాల విరేష్ యాదవ్ టౌన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రభు రాణి మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# చిన్న- సన్న కారు రైతులందరికీ

## యూరియా అందేలా పటిష్ట కార్యాచరణ..

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రామగుండం ప్రాంతం పరిధిలోని చిన్న – సన్న కారు రైతులందరికీ అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉండేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో యూరియా లభ్యత, పంపిణీ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాల వ్యవసాయ



అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండం ప్రాంతంలో గత సంవత్సరం కంటే ప్రస్తుతం అధికంగా యూరియా సరఫరా చేసినప్పటికీ రైతుల వద్ద కోరత ఉండటానికి గల కారణాలు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామం పరిధిలో చిన్న సన్నకారు రైతులందరికీ యూరియా తప్పనిసరిగా అందేలా వ్యవసాయ అధికారులు పట్టిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. జిల్లాలోని పెద్ద రైతులు యూరియా కు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడాలని కలెక్టర్ సూచించారు. రైతుల అవసరాల మేరకు యూరియా అందుబాటులో ఉందని, రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదిస్తూ జిల్లాకు అవసరమైన యూరియాను ఎప్పటికప్పుడు స్టాక్ తెప్పిస్తున్నామని, రైతులు ఎవరు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.రైతులు యూరియా స్టాక్ పెట్టుకోకుండా ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే కొనుగోలు చేయాలని, ముందుగా స్టాక్ పెట్టుకోవడం వల్ల యూరియా లోని శక్తి తగ్గిపోయి పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. ఈ సమావేశంలో మండలాల వ్యవసాయ అధికారులు బండి ప్రమోద్ కుమార్, కల్వల సతీష్, కొప్పుల ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులసంరక్షణలో సమస్యలు తలెత్తితే చట్టపరంగావారిపోషకులపై చర్యలు.

జిల్లాకలెక్టర్,బిఎంసంతోష్.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. చట్టంప్రకారంవృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు, దత్తతతల్లిదండ్రులు,వయోవృద్ధులు తమ పిల్లలులేదాచట్టబద్ధమైన సంరక్షకుల నుండి పోషణ కోరే హక్కుకలిగి ఉంటారని,వృద్ధాప్యంలోవారినిఎలాంటిఇబ్బందులకు గురిచేయకుండా పిల్లలుసంబంధితులుతమతల్లిదండ్రులు,వృద్ధులనుపోషించేపూర్తిబాధ్యతవారిపిల్లలదేననిజిల్లాకలెక్టర్,సంతోష్ అన్నారు. వృద్ధాప్య తల్లిదండ్రుల పోషణకు సంబంధించి నిర్లక్ష్యంగావ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలుఉంటాయని,ఆన్లైన్ ద్వారా దాఖలయ్యే మెయింటెనెన్స్,ఫిర్యాదులను ట్రిబ్యునల్ ద్వారా 90 నుండి 120 రోజుల్లో పరిష్కరించబడతాయని జిల్లా కలెక్టర్ సంతోష్ తెలిపారు. పిల్లలు తమ వృద్ధాప్యతల్లిదండ్రులకు ఆహారం,నివాసం,వైద్య ఖర్చుల కోసం నెలకు గరిష్టంగారూ.10,000/- వరకుభృతిఅందించాల్సిఉంటుందని,నిబంధనలను పాటించకపోతే మూడు నెలలు జైలు శిక్షలేదారూ.5000/-జరిమానాలేదారెండువిధించడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారుఅలాగే వృద్ధుల పోషణ కోసంబదిలీచేసినఆస్తిని షరతులుపాటించనపుడుఆస్తిబదిలీరద్దుచేయబడుతుందని కలెక్టర్ సంతోష్ తెలిపారు.ఈ చట్టం ప్రకారంపిల్లలు వృద్ధాప్యంలోఉన్నతమ తల్లిదండ్రులనుపోషించడంతమకర్తవ్యంగా భావించాలనికలెక్టర్అన్నారు. నిర్లక్ష్యానికి గురైన వయోవృద్ధులఆస్తిదస్తావేజు రద్దుకోసంరెవెన్యూ డివిజనల్అధికారికి,ఆస్తినుండితొలగింపుగురించి కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సంతోష్ తెలిపారు.దరఖాస్తుదారులు తమ ఫిర్యాదులను (టీఎస్ సి ఎం ఎం ఎస్)పోర్టల్లో మాత్రమే ఆన్లైన్ ద్వారా దరఖాస్తుచేసుకొని,రసీదు తీసుకోవాలనికలెక్టర్ సంతోష్ అన్నారు.వృద్ధులహక్కులపరిరక్షణ కోసం ఈఅవకాశాన్ని వృద్ధులందరూసద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్,సంతోష్,తెలిపారు. నేరుగా అందజేసే దరఖాస్తులుస్వీకరించబడవని,పరిగణలోకిరావని కలెక్టర్ స్పష్టంచేశారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఉపాధ్యాయునికి సన్మానం

మహమ్మదాబాద్ ఆగస్టు 30 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలోని ధర్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఎస్ జి టి గా విధులు నిర్వహిస్తున్న శ్రీ గొటిక కొండారెడ్డి పదోన్నతి పై స్కూల్ అసిస్టెంట్ గా జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ దేవరకద్రలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా శనివారం నాడు మహ్మదాబాద్ మండలం నుండి రిలీవ్ కావడం, అందులో భాగంగా శుభాకాంక్షలు తెలుపుతూ మండల విద్యాధికారి రాజు నాయక్ , జడ్పీహెచ్ఎస్ మహ్మదాబాద్ జిహెచ్ఎం ఎండి సమి , మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా నాయక్, శేష్యాభ్ధీ పాఠశాల కమిటీ సభ్యులు అనంతయ్య, బాల్ రాజు ,మాజీ కో ఆప్షన్ రహీం బీసీ సంఘం మండల మరియు విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు వేణు గౌడ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండల పరిధిలోని రొంపిమళ్ళా గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ నిడమనూరు వంశీ కర్నాటి రామారావు అద్దంకి రవి దుంప వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో గొల్లమందల శ్రీనివాసరావు కాల సాని కృష్ణ నాగన్న బోయిన నాగేశ్వరరావు మడుపల్లి కొండలరావు యూత్ సభ్యులు కారుమంచి రాఘవేంద్రరావు గొల్లమందల మోహన్ చైతన్య గొల్లమందల బాబురావు గొల్లమందల గోపి మాతంగి పుల్లారావు తేళ్లూరి ప్రవీణ్ కుమార్ ఏర్పుల ప్రదీప్ కంచర్ల నాగబాబు, కంచర్ల వంశీ కారుమంచి కృష్ణారావు తడకమళ్ళ బాబు, తదితరులు పాల్గొన్నారు.



# లింగాయపల్లీ లో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గణపతి మహా హెూమం

గండీడ్ ఆగస్టు 30 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం లింగాయపల్లి గ్రామంలో బజరంగ్ దళ్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం గణపతి హెూమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దోమ పద్మమ్మ%-%చెన్నయ్య, పిట్ల భారతమ్మ%-%లక్ష్మయ్య, దోమ వర్షిత%-%వెంకటయ్య, శిరీష%-%పాండు జంటలు పాల్గొన్నారు. హెూమం అనంతరం బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బిజెపిలో నుంచి ఎవరు వెళ్లలేదు... కుండే కుమార్

ఓట్ల కోసమే తప్పుడు ప్రచారాలు రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ బిజెపి పార్టీలో... యూత్ ప్రెసిడెంట్ లో అనే పదవులు ఉండవు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. జరుగుతున్న బిఆర్ఎస్ పార్టీల నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలు ఎవరు కూడా నమ్మొద్దని తెలియజేశారు.. బిజెపి పార్టీలో.. యూత్ అధ్యక్ష పదవులే ఉండవు.. రాజకీయ లబ్ది కోసమే... నందిపల్లి గ్రామస్తులను.. పడమటి తండా గ్రామస్తులను.. మరియు పెద్దపులి నాగారం యువకులందర్నీ తీసుకెళ్లి.. పార్టీలో ఉన్న వాళ్లే ఎక్కువమందిగా కనిపించి బిజెపిలో నుండి.. బిఆర్ఎస్ పార్టీలోకి చేరినట్టుగా.. తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నటువంటి ఓబీసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ తీవ్రంగా ఖండించారు ప్రజలు అందరూ గమనిస్తున్నారు.. స్థానిక ఎన్నికలలో తగిన గుణపాఠం ప్రజలే నిర్ణయిస్తారు అని కుండే కుమార్ తెలియజేశారు






# బాలాపూర్ గణనాథుడి సేవలో లక్ష్మారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ లో.. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..ప్రసిద్ధి గాంచిన వరసిద్ధి వినాయకుడిని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు.బాలాపూర్ గణపయ్యకు ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్న కేఎల్ఆర్... తెలుగు ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యములతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు అన్నీ పేదలకు అందాలని... రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కిచ్చెన్నగారు కోరుకున్నారు.సర్వేజన సుఖీనోభవంతు

# సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో నూతన విధానంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

పది నిమిషాలు పట్టే పనికి గంటలు తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి... ఇబ్బంది పడుతున్న ప్రజలు నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:30నల్గొండ జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో నూతన విధానం వల్ల ప్రజలకు త్వరగా అవ్వాల్సిన రిజిస్ట్రేషన్ లు ఈ కేవైసీ పెడితే ఇదివరకు పని అయిపోయేది కాని ఈ రోజు నుండి ఐరిస్ కూడా పెట్టడం వల్ల ఒక డాక్యుమెంటు గంట పైబడి కావడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు పాత పద్ధతే బావుందని చెప్తున్న ప్రజలు మహిళలు వృద్ధులు ఎక్కువసేపు కూర్చోవాలంటే ఇబ్బంది పడుతున్నమని అని చెప్తున్నారు



# మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడండి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే లక్ష్యంతో సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో వినాయకుని నెలకొల్పాను కావున ఈరోజు సంగెం దగ్గర భీమలింగం లో మట్టి వినాయకుడికి నిమర్జనం చేశాను ఈ సందర్భంగా మాట్లాడుతూ మట్టి వినాయకుడిని పూజించడం వల్ల మనకు ఎంతో పర్యావరణానికి హాని కలగకుండా ఉంటుంది కావున ప్రతి ఒక్కరు మట్టి వినాయకు లను పూజించాలని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో సందీప్ తదితరుల పాల్గొన్నారు



# సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:30లేటు శ్రీమతి సుక్క దీవనమ్మ మరణించి 14 సంవత్సరాలైనా ఆమె జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని లయన్స్ క్లబ్ 320 ఈ గవర్నర్ రేపాల మదన్ మోహన్ అన్నారు. శనివారం మదర్ తెరిసా హెూమ్ లో లేటు శ్రీమతి సుక్క దీవెనమ్మ గారి 14వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మనవరాలు కుమారి నిషిత సుమాంజలి సేవా కార్యక్రమాలు చేయడం అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ శక్తి న్యూ వాయిస్ జోన్ చైర్ పర్సన్ పసలపూడి ఝాన్సీ రాణి అందరిని ప్రోత్సహించి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ అన్ని ప్రీతి, మదర్ తెరిస్సా హెూమ్ సిస్టర్స్ పాల్గొన్నారు




# వీధి కుక్కల నియంత్రణ రేబిస్ వ్యాధి పై అవగాహన కార్యక్రమం

**నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు :30**

హాలియా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో, మహాత్మ జ్యోతి బాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో “వీధి కుక్కల నియంత్రణ మరియు రేబిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం” నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పౌరులు వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుంపులుగా తిరిగే కుక్కలు ప్రమాదకరమై ఉండే అవకాశం ఉండేందున ఒంటరిగా వెళ్లకూడదని, ఇంట్లో పెంచే కుక్కలను నిర్లక్ష్యంగా బయటకు వదిలిపెట్టకుండా యజమాని పర్యవేక్షణలోనే బయటకు తీసుకువెళ్ళాలని తెలిపారు.అదనంగా ఆయన మాట్లాడుతూ, రేబిస్ వ్యాధి ప్రాణాంతకమని, వీధి కుక్కల నుండి ఈ వ్యాధి వ్యాప్తి చెందే అవకాశాలు అధికంగా ఉంటాయని, కాబట్టి కుక్క కాటు జరిగిన పక్షంలో 24 గంటలలోపు తప్పనిసరిగా రేబిస్ ఇంజెక్షన్ వేయించుకోవాలని సూచించారు. పట్టణంలో శునకాల నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేసేందుకు మున్సిపాలిటీ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని కూడా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో , స్కూల్ ప్రిన్సిపాల్ లలితా స్కూల్ టీచింగ్ స్టాఫ్ మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్, రవికుమార్ ,బిల్ కలెక్టర్, శ్రీశైలం,మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు రేబిస్ వ్యాధి నివారణ చర్యలు, శునకాల నియంత్రణ పద్ధతులు, పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించబడింది.మున్సిపల్ కమిషనర్ గారు ఈ సందర్భంగా విద్యార్థులను స్వచ్ఛమైన పర్యావరణం కోసం ప్రతి ఇంటి వద్ద, ప్రతి వీధిలో జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.










# ప్రపంచ ఆర్చరీ విజేత చికిత కు సన్మానం.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్ ప్రపంచ ఆర్చరీ విజేత చికిత స్వగ్రామము ఎలిగేడు మండలం సుల్తానాపూర్ కు విచ్చేస్తున్న సందర్భంగా కరీంనగర్ లో సన్మానం చేసిన భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు ,స్వచ్ఛంద సంస్థ సభ్యులు తాటిపల్లి సతీష్ బాబు మల్యాల వేణుగోపాల్ చికిత తండ్రి తానుపర్తి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.






RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం31
ఆగస్టు 2025




# భాషిత జూనియర్ కళాశాలలో స్వాగతోత్సవ సంబరాలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 30 ( ప్రజా గొంతుక )విద్యార్థుల కెరీర్ టర్నింగ్ పాయింట్ గా ఇంటర్మీడియట్ విద్య కీలకమైన దశ అని, ఈ దశలో విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో చదివితే ఉన్నతమైన ఉజ్వల భవిష్యత్తును కైవసం చేసుకోవడం జరుగుతుందని పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగులయ్య తెలిపారు. శనివారం ఐడిపిఎల్ క్రాస్ రోడ్ కు చెందిన భాషిత జూనియర్ కళాశాలలో స్వాగతోత్సవం(ఫ్రెషర్స్ డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ కిన్నెర మొగులయ్య హాజరై ప్రసంగించారు. ఇంటర్ స్థాయిలో అత్యధిక శ్రద్ధ, కఠిన శ్రమతో మంచి ర్యాంకులు సాధించాలని, ఐఐటి, నీట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బీమ్లా నాయక్ పాట పాడి విద్యార్థులను ఆహుతులను సంతోషపరిచారు.ఈ వేడుకకు ప్రత్యేక అతిథులుగా జబర్దస్త్ ఫేమ్ ఆనంద్, అప్పారావు పాల్గొని హాస్యభరిత నాటికలతో అలరించారు. విద్యార్థిని విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక ఆటపాటలతో అలరించారు. నూతన విద్యార్థులకు సీనియర్లు ఆహ్వానం పలుకుతూ ఉపన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో భాషిత జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ డి సత్యనారాయణ, డైరెక్టర్ టి హేమలత, కరస్పాండెంట్ టి శైలజ, యాజమాన్య సభ్యులు టి శ్రీవిద్య , టి క్రిష్ణ పాల్గొని సహాయ సహకారాలు అందించిన కళాశాల సిబ్బంది,తల్లిదండ్రులకు యాజమాన్యం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గణనాధుని సేవలో.. దాన గళ్ళయాదగిరి

## ముఖ్యఅతిథిగాకమిషనర్ శైలజ





మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ నందు రాజీవ్ నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఓనర్స్ అసోసియేషన్ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు భాగంగా ఈరోజు 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాన గళ్ళ యాదగిరి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శైలజ ,ఏ ఈ,డి ఈ, ఆర్ ఐ లు గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా విచ్చేయడం జరిగినది .అనంతరం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శైలజ మాట్లాడుతూ గణనాధుని యొక్క కృప కటాక్షాలు మనందరికీ ఉండాలని ఈ గణనాథుడు మీ అందరి జీవితాలలో ఒక వెలుగు నింపాలని వేడుకుంటున్నానని అన్నారు . అనంతరం దానగల యాదగిరి మాట్లాడుతూ మీకు కష్టాల్లో సుఖాల్లో మీ జీవితంలో ఎప్పుడూ ఆనందమయం కావాలని ఆ గణనాథుని కృప మీ అందరి జీవితాలను రంగుల మాయం చేయాలని అలాగే ఎప్పటికీ ఇలాగే మన బంధం కొనసాగాలని ఆ గణనాధుని కోరుకుంటున్నాను అని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన దాన గళ్ళ యాదగిరి,కమిషనర్ శైలజ, ఏఈ ,డి ఈ, ఆర్ ఐ లను రాజు నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అతిథులకు శాలువాలతో సత్కరించి వారికి గణనాధుని యొక్క తీర్థప్రసాదాలు అందించడం జరిగినది.ఇంకా ఈ కార్యక్రమంలో రాజీవ్ నగర్ సీనియర్ సభ్యులు నానాజీ ,కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ పహారాలో రైతులకు యూరియా పంపిణీ



ప్రజాగొంతుక,చౌడాపూర్:యూరియా కోసం రైతులు నిత్యం నరకయాతన పడుతున్నారు.చేతికి వచ్చిన పంటలకు యూరియా వేయాల్సి ఉండగా.. అందుకు అనుగుణంగా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతన్న పరిస్థితి దయనీయంగా మారింది.రైతులను యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి.మండల పరిధిలోని మరికల్ ఆగ్రో రైతు సేవ కేంద్రం వద్ద రైతులు క్యూ లైన్లు కట్టి వేచి చూస్తున్నారు.అరకొరగా వస్తున్న యూరియాను అధికారులు టోకెన్లు జారీ చేసి.. పోలీసుల బందోబస్తు మధ్య పంపిణీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ లేవని, యూరియా లోటు రైతుకు శాపంగా మారిందని సర్కార్ తీరుపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని రైతుకు తగినంత యూరియా అందించాలని డిమాండ్ చేశారు.




# ఉద్యోగుల కుపదవీవిరమణ సహజం

జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి భాను నాయక్ ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు 30) సూర్యాపేట: ఉద్యోగుల కు పదవీ విరమణ సహజమని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి భాను నాయక్ అన్నారు.జిల్లా కేంద్రంలో శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్ మేడం ప్రగతి నిరంజన్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాసిరెడ్డి విజయ లక్ష్మి శంకర్ ప్రసాద్ పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదవి విరమణ కార్యక్రమంలో పలువురు ఘనంగా శాలువాలతో బొకేలతో సన్మానించారు. విధి నిర్వహణలో సుదీర్ఘకాలం ఎంతో సమర్థవంతంగా అంకితభావం నిబద్ధతతో, విధులు నిర్వర్తించారని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులతో ఎంతో ఆప్యాయతతో విధులు నిర్వర్తించడం హర్షనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యాదయ్య, నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ నాయక్, తుంగతుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజమోహన్, పలువురు ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆద్వర్యములొ ఏర్పాటు చేసిన గణేష్ ను మూడు రోజులుగా పూజలు నిర్వహించి శనివారం రోజు నిమజ్జల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత....

**నిరుపేదలకు అండగా నిలుస్తున్న పోతుల రాములు యాదవ్...**

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం ,పోచన్నపేట గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం మదికాల లక్ష్మి (70) అనారోగ్యంతో మృతి చెందారు.దత్రపు జయరాజు అనారోగ్యంతో మృతి చెందినారు.వారి కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000 కాంగ్రెస్ పార్టీ నాయకులు, సామాజికవేత్త పోతుల రాములు యాదవ్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అడగకుండానే ఇంటికి వచ్చి ఆర్థిక సహాయం అందించిన పోతుల రాములు యాదవ్ కు రుణపడి ఉంటామని తెలియజేశారు.వీరి వెంట బుడిగే,రామచంద్రం, రేణిగుంట సత్యనారాయణ, శ్రీపతి అనిల్ కుమార్, కోక్కలకొండ సిద్దయ్య, కోక్కలకొండ లింగయ్య, మామిడి ఐలయ్య, దొమ్మాట వెంకటేష్, గడ్డం వీరయ్య, సుఖాన్ని పోశయ్య, తదితరులు పాల్గొన్నారు.





# టైం స్కూల్లో పర్యావరణ రహిత గణేష్ మూర్తి తయారీ మరియు నిమజ్జనం కార్యక్రమం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు30హాలియా టైం స్కూల్ మన సాంప్రదాయాలను పాటిస్తూ పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరిబాధ్యత. ఈ ఉద్దేశంతోనే మా పాఠశాలలో పర్యావరణహితమైన గణేష్ మూర్తి తయారీ మరియు ప్రకృతి అనుకూలనిమజ్జన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ చేతులతో మట్టి గణేష్ మూర్తులను తయారు చేశారు. ఈ కార్యక్రమంలోగణేష్ మూర్తి తయారీకి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి పదార్థాల వాడకాన్ని నివారించి ప్రకృతిలోని మట్టి, ఆకులు, పూలు వంటిపదార్థాలను ఉపయోగించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పిల్లలకు పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు. మాపాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన చిన్న నీటి కుంటలోనే గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించి. తిరిగి ఆ నీటిని చెట్లకుపోసి జీవం పోసాము. ఈ విధానం వల్ల నదులు, చెరువులుఎలాంటి కాలుష్య బారిన పడకుండా ఉండాలని ఈ ఆచారాన్ని నిర్వహించాము. ఈ కార్యక్రమం వల్లవిద్యార్థుల్లో సామూహిక బాధ్యత, సృజనాత్మకత మరియు పర్యావరణ స్పృహను పెంపొందించవచ్చు. ఈ కార్యక్రమంలో టైంస్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు,ఈవిద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ ఉత్సాహాన్ని ఎంతో సందడిగా జరిపారు.

# విద్యుత్ అంతరాయానికి ప్రజలు ,వ్యాపారస్తులు, గృహ వినియోగదారులు సహకరించగలరు.....



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు:30తేది. 31 ఆగస్టు 2025 ఆదివారం నాడు మిర్యాలగూడ మండలం, అవంతిపురం సబ్ స్టేషన్ కు వచ్చు 33కేవీ ఫీడేర్ లో లూజుగా ఉన్న లైన్ కింద కొత్త పోల్స్ మరియు లైన్ ఎరెక్షన్ పనులు చేయుటకు ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 04.00 గంటల వరకు అవంతిపురం ఫేడర్ కు విద్యుత్ సరపరా నిలిపివేయబడును. కావున ఆ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అవంతిపురం , బాధలాపురం , ఆళ్లగడప, సుబ్బారెడ్డి గూడెం, రాయినిపాలెం, జాల్బాయ్ తండ, ములకల కాలువ, గ్రామాల కింద ఉన్న వ్యవసాయ రైతులకు కరెంట్ సప్లై నిలిపివేయబడుతుంది, కావున దయచేసి , రైతులందరు, వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించగలరని కోరుతున్నాము .

# ఘనంగా నకిరేకంటి యాదయ్య పదవీ విరమణ సన్మానం



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు..గుర్రంపోడు మండలం పిట్టలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నకరికంటి యాదయ్య పదవీ విరమణ సన్మాన మహోత్సవం శనివారం పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా యాదయ్యను శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ గోపిడి బిక్షంరెడ్డి, ఉపాధ్యాయులు కత్తి యాదగిరి రెడ్డి, సైదయ్య, అద్దంకి సునీల్ కుమార్, దస్తగిరి, శ్రీనివాస్, అశోక్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రేఖ ,కమలమ్మ సీ ఆర్పి వెంకటేశ్వర్ రెడ్డి, బంధుమిత్రులు పాల్గొన్నారు

# మండలస్థాయిటిఎల్ఎం మేళా.



జోగులాంబగద్వాలజిల్లాఇటిక్యాలమండలం లోనిఅన్నిప్రాథమికమరియు ప్రాథమికోన్నత పాఠశాలలప్రధానోపాధ్యాయుల మరియు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులసమక్షంలోటిఎల్ఎంమేళానుమండలవిద్యాధికారిమరియుపాఠశాలకాంప్లెక్స్,ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడంజరిగినదిఅదేవిధంగా ఇటిక్యాల మండలానికివచ్చినటువంటినూతనజిహెచ్ఎం లు మరియు స్కూల్ అసిస్టెంట్స్ నిమండలవిద్యాధికారిమరియుకాంప్లెక్స్,ప్రధానోపాధ్యాయులు పూలమాలతోసత్కరించడంజరిగినది.మరియుఈమండలస్థాయిమేళాలోనాయ్యనిర్ణేతలుగాజిల్లాడిఆర్పిలుపాల్గొనిఆకర్షణమైనటిఎల్ఎంనుప్రదర్శించిన ఉపాధ్యాయులలో ఉత్తమమైన వాటిని ఎన్నుకొనివిజేతలుగాగుర్తించడం జరిగినది.మొదటి బహుమతిరేష్మ బేగం(మండలప్రజాపరిషత్,పాఠశాలఇటిక్యాల)గెలుపొందినవిజేతలకువిద్యార్థి విద్యార్థినిలకుఎర్రవల్లిమండలవిద్యాధికారిఅమిర్బాష,సభాధ్యక్షులు ఇటిక్యాలమండలవిద్యాధికారిసివెంకటేశ్వర్లుఅతిథిపాఠశాలకాంప్లెక్స్,ప్రధానోపాధ్యాయులుపాగుంటన్నబహుమతులు ప్రధానంచేయడం జరిగినది.